ప్రభాత సమాచారం
https: epaper.prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ బుధవారం | 15 అక్టోబర్ 2025 | ■ 14 పేజీలు



12

## అట్రాసిటీ కేసుల్లో విచారణ వేగవతం చేయాలి

- ఎస్సీ, ఎస్టీలపై దాడులను నివారించాలి..
- బాధితులకు సత్వర న్యాయం చేయాలి
- జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



# అందరి అభిప్రాయాల మేరకే డీసీసీ అధ్యక్షుల నియామకం

14

- ఏఐసీసీ పరిశీలకులు అజయ్ సింగ్
- ఆదిలాబాద్‌లో సంఘటన్ శ్రుజన్ అభయాన్ సభ

కాంగ్రెస్ పార్టీ పని తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకే సంఘటన్ శ్రుజన్ అభయాన్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు ఏఐసీసీ పరిశీలకులు అజయ్ సింగ్ అన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారీ దాకా భారత్ జోడో యాత్ర చేపట్టి రాహుల్ గాంధీ చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించారన్నారు. రానున్న బీహార్ హర్యానా లోనూ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేసారు. మోదీ గత ఎన్నికలలో అబ్ కీ బార్ చార్ సౌ పార్ అన్నారని కాని కష్టం మీద 240 సీట్లకె పరిమితం అయ్యారన్నారు. నల్లధనాన్ని బయటికి తీస్తానని ప్రగల్భాలు పలికి కార్పోరేట్లకు కోట్ల రుణాలు మాఫీ చేసారన్నారు. అన్నం పెట్టే అన్నదాతకు మాత్రం రుణ మాఫీ చేయలేదని ఆయన విమర్శించారు.

## మధుకర్ ఆత్మహత్య కేసులో దోషులను శిక్షించాలి

- మధుకర్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది..
- దోషులను శిక్షించే వరకు బీజేపీ పోరాటం చేస్తుంది
- బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎవరికీ భయపడొద్దు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు..



14

వేమనపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు ఏటా మధుకర్ ఆత్మహత్య కేసులో దోషులను శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు పేర్కొన్నారు. మంగళవారం మధుకర్ స్వగ్రామం నీల్వాయిలో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. మధుకర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. మధుకర్ కుటుంబాన్ని అన్ని విధాలుగా బీజేపీ ఆదుకుంటుందని, మధుకర్ ఆత్మహత్య కేసులో దోషులను శిక్షించే వరకు బీజేపీ పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## 83 రోజుల్లో రూ.81 లక్షలు

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారికి భక్తులు సమర్పించిన హుండీ కానుకలను మంగళవారం లెక్కించారు. లెక్కింపులో నగదు రూ. 81,69,099 మిశ్రమ బంగారం 91గ్రాముల 500 మిల్లీ గ్రాములు, మిశ్రమ వెండి 3కిలోల 500 గ్రాములు, విదేశీ కరెన్సీ 79 నోట్లు వచ్చాయని ఈఓ తెలిపారు.



2

## ముధోల్‌కు చేరిన సోయా రైతుల పాదయాత్ర

ప్రభుత్వం సోయా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరుతూ మంగళవారం భారతీ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర బాసర నుంచి ప్రారంభమైన పాదయాత్ర ముధోల్‌కు చేరుకుంది. కిసాన్ సంఘ్ ప్రతినిధులు మాట్లాడుతూ బాసర నుండి ఈ పాదయాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సుమారు 15 వేల ఎకరాలు నీటిలో మునిగిపోయి రైతులు నష్టపోయారని పేర్కొన్నారు. సోయా పంట ఇంటికి వచ్చిన ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు.

## గౌతమ బుద్ధుడు బోధించిన మార్గాన్ని అనుసరిద్దాం



## అరేయ్.. చెంప పగులగొడుతా! నిన్ను బట్టలూడదీసి కొడుతా..



వివరాలు 3లో

- పెద్దపల్లి మాజీ ఎంపీ వెంకటేష్ నేత ధ్వజం..
- ప్రస్తుత ఇన్‌చార్జి గోమాసే శ్రీనివాస్ మధ్య మాటల యుద్ధం.. ఉద్రిక్తత
- బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్ రావు ఎదుటే ఇద్దరు నేతల తిట్ల పురాణం
- మంచిర్యాల జిల్లా నీల్వాయిలో ఘటన



# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటుకు ధీటుగా విద్యా బోధన

- విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి
- పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి
- సిలబస్‌ను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి
- నర్సాపూర్ (జి) జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను తనిఖీ చేసిన నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నర్సాపూర్ (జి), అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రైవేటు బదులకు ధీటుగా నాణ్యమైన విద్యాబోధన అందుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ (జి) మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిస్థితులను పరిశీలించారు. తరగతి గదులను పరిశీలిస్తూ విద్యార్థులతో ముఖాముఖీ మాట్లాడారు. విద్యార్థులు యూనిఫార్ములు, నోటుబుక్లు, పాఠ్యపుస్తకాలు అందుకున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ఉపాధ్యాయుల దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు పూర్తయిన సిలబస్‌పై సమీక్ష చేశారు. సామాన్య శాస్త్ర పాఠానికి సంబంధించిన పటాలను బోర్డుపై గీయించి, విద్యార్థుల అవగాహన స్థాయిని అంచనా వేశారు. బోర్డు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని సూచించారు. పరీక్షలపై భయపడకుండా స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. పదవ తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో కీలక మలుపని, క్రమశిక్షణతో కష్టపడి చదివితే ఉన్నత స్థానాలను సాధించవచ్చు అని కలెక్టర్ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. విద్యార్థుల హాజరు శాతం, సిలబస్ పురోగతి, బోధన నాణ్యతపై వివరాలు కలెక్టర్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఉపాధ్యాయులు, విద్యార్థులు పూర్తి హాజరు నమోదు కావాలని ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక ప్రణాళికలతో



వారిని మెరుగుపరచాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో నేర్చుకునేలా చూడాలని అన్నారు. సిలబస్‌ను నిర్ణీత సమయంలో పూర్తి చేయడంతో పాటు, పునరావృత పరీక్షల ద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేయాలని సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా కేజీబీవీ విద్యార్థిని ప్లక్ష్య స్వయంగా వేసిన కలెక్టర్ చిత్రపటాన్ని అందించగా, ఆమె ప్రతిభను కలెక్టర్ అభినందించారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. భోజన్న, మండల ప్రత్యేక అధికారి అంజి ప్రసాద్, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీఓ పుష్పలత, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వారికినో డీసీసీ చాన్స్

## ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**ఆదిలాబాద్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
ప్రస్తుతం డీసీసీలుగా పని చేస్తున్న వారికి ఎట్టి పరిస్థితుల్లో రెండోసారి అవకాశం లేదని ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. తెలంగాణ కాంగ్రెస్‌లో డీసీసీల ఎంపిక కోసం కసరత్తు జరుగుతున్న నేపథ్యంలో ఇవాళ డీసీసీ అధ్యక్షులతో మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు డీసీసీ అధ్యక్షులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ ఆర్గనైజేషన్ ఇంచార్జ్ కేసీ వేణుగోపాల్ ఆదేశాలను వారికి తెలియజేశారు. డీసీసీ అధ్యక్షులుగా దరఖాస్తులు చేసుకునే వారు కనీసం 5 ఏళ్ల పాటు నిరంతరంగా పార్టీలో క్రమశిక్షణతో పని చేసి ఉండాలని అలా లేని వారిని ఏఐసీసీ పరిశీలకులే తొలగిస్తారని వెల్లడించారు. పార్టీకి సంబంధించిన ప్రజా ప్రతినిధుల దగ్గ టర బంధువులకు కూడా అవకాశాలు లేవని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళ నాయకులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. డీసీసీల ఎంపిక కోసం అధిష్టానం పంపించిన ఏఐసీసీ పరిశీలకులతో ఏనాయకులు వ్యక్తిగత సంభాషణలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. జిల్లాలోని సమావేశాలు అక్కడి నాయకుల ఇళ్లల్లో, వారి స్వంత కార్యాల యాల్లో పెట్టారాదని కేవలం పార్టీ కార్యాలయం లేదా అందరికీ అందుబాటులో ఉండే ప్రాంతంలోనే సమావేశాలు నిర్వహించాలన్నారు. అలాగే ఏఐసీసీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓట్ చోరీ కార్యక్రమంలో గ్రామంలో కనీసం వంద మంది సంతకాలు చేయించి పంపించాలని సూచించారు.

# ముధోల్‌కు చేరిన సోయా రైతుల పాదయాత్ర





## సోయా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**ముథోల్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం సోయా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరుతూ మంగళవారం భారతీ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర బాసర నుంచి ప్రారంభమైన పాద యాత్ర ముధోల్‌కు చేరుకుంది. కిసాన్ సంఘ్ ప్రతినిధులు మాట్లాడుతూ బాసర నుండి ఈ పాదయాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు సుమారు 15 వేల ఎకరాలు నీటిలో మునిగిపోయి రైతులు నష్టపోయారని పేర్కొన్నారు. సోయా పంట ఇంటికి వచ్చిన ఇప్పటివరకు సోయా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష వైఖరికి నిరసనగా రైతులు పాదయాత్ర చేపట్టడం జరిగిందన్నారు. ముధోల్లోని పశుపతినాథ్ శివాలయంలో బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్ర వెళ్లి భైంసా సబ్-కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపి అనంతరం సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్‌కు వినతిపత్రం అందిస్తామని కిసాన్ సంఘ్ ప్రతినిధులు తెలిపారు. రైతే రాజు దేశానికి వెన్నుముక అనే ప్రభుత్వాలు ఎటు పోయాయాని, ప్రభుత్వం స్పందించకపోతే రైతులందరిని ఏకం చేసి రాష్ట్రవ్యాప్తంగా బికేఎస్ ఆధ్వర్యంలో తీవ్ర నిరసనలు తెలుపుతామని వారు పేర్కొన్నారు.

# ఏటా మధుకర్ ఆత్మహత్య కలిచివేసింది

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



**వేమనపల్లి, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలానికి చెందిన బీజేపీ నేత ఏటా మధుకర్ ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అక్రమ కేసులతో అధికార పార్టీ నేతలు తనను వేధిస్తున్నారని మధుకర్ సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయాడు. ఈ షాకింగ్ ఘటన తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. అయితే సొంత పార్టీ నేత ఆత్మహత్య పై స్పందించిన బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఈ రోజు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నీల్వాయి గ్రామానికి చెందిన బీజేపీ మండల అధ్యక్షుడు ఏటా మధుకర్ ఆత్మహత్య వార్త తీవ్రంగా కలిచివేసిందని రాంచందర్ రావు చెప్పుకొచ్చారు. తాను ఈ రోజు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశానని, పార్టీ కోసం నిస్వార్థంగా సేవలందించిన ధైర్యవంతుడైన మధుకర్.. కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యం, అక్రమ కేసులు, కాంగ్రెస్ నాయకుల వేధింపులు తట్టుకోలేక ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. తాము బీజేపీ కార్యకర్తలపై జరుగుతున్న అణచివేతలు, బెదిరింపుల రాజకీయాలు తీవ్రంగా ఖండిస్తున్నామని, మధుకర్ మృతికి బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని రామగుండం సీపీకి ఫిర్యాదు చేస్తామని అన్నారు. అలాగే అధికార పార్టీ నుండి ఏమైనా ఇబ్బందులు ఉంటే.. తమను సంప్రదించాలని, కార్యకర్తలందరికీ పార్టీ అండగా ఉంటుందని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా పార్టీని సంప్రదించాలని ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావు కార్యకర్తలకు సూచించారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

## జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ కాసమల్ల

**లక్షెట్టిపేట, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
నేటి బాలలే రేపటి పౌరులు అని జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ కాసమల్ల అన్నారు. మంగళవారం పట్టణంలోని వైష్ణవి మహిళ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ బాలికల దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ కాసమల్ల మాట్లాడారు. మహిళలు సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకొని నిలబడాలని ఆయన సూచించారు. మంచి చదువులు చదువుకొని టాప్ పొజిషన్లో ఉన్నతమైన స్థానాల్లో ఎదగాలని బాలికలు గోల్ కొట్టాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు సత్తన్న, న్యాయవాది గడికొప్పుల కిరణ్, రహమతుల్లా, రవీందర్ చాతరాజు శివ శంకర్, కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల కిరణ్ కుమార్, విద్యార్థినిలు పాల్గొన్నారు.






## బెస్ట్ అవైలబుల్ పాఠశాలల
# విద్యార్థుల సంక్షేమానికి చర్యలు

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**మంచిర్యాల, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక - ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖల అధికారులతో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు. ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలని, సమస్యల పరిష్కారంపై ఆయా పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యాబోధన కొనసాగించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యా బోధన, విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షించాలని, ఆయా



పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ సహాయ అధికారి పురుషోత్తం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

---

## అక్రమ ఇసుక రవాణాపై
# కట్టుదిట్టమైన చర్యలు

### టి.జి.ఎం.డి.సి.మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల ప్రాజెక్టు అధికారి పి.రామకృష్ణ

**మంచిర్యాల, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**


జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టి.జి.ఎం.డి.సి. మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల ప్రాజెక్టు అధికారి పి.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుక మాఫియా కొనసాగుతుందని, అధికారులు నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్నారని సామాజిక మాధ్యమాలలో వస్తున్న అవాస్తవ కథనాలలో ఎలాంటి నిజం లేదని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఇసుక అక్రమ రవాణా జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్టడంతో పాటు సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇసుక రవాణా పారదర్శకంగా లబ్ధిదారులకు అందుతుందని, ఈ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. అసంబద్ధమైన, అవాస్తవ ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని తెలిపారు.

---

# డబుల్ బెడ్‌రూం ఇళ్లను పరిశీలించిన ఎమ్మార్వో

**మందమర్రి, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
మందమర్రిలోని పాల చెట్టు వద్ద నిర్మించిన డబుల్ బెడ్రూంలను మందమర్రి తహసీల్దార్ పి.సతీష్ కుమార్ పరిశీలించారు. మొదటి విడతలో పంపిణీ జరిగిన 242 ఇళ్లు మంజూరు కావడం జరిగింది. మంజూరైన లబ్ధిదారులు వారి ఇంట్లోనే ఉంటున్నారా లేక నకిలీ ధృవపత్రాలతో డబుల్ బెడ్రూం పొంది ఇప్పటికే సింగరేణి క్వార్టర్స్, సొంత ఇల్లు ఉన్న వాళ్ళు ఉంటున్నారా లేదా ఇప్పటికే డబుల్ బెడ్ పైన పలుమార్లు ఫిర్యాదులు రావడంతో తహసీల్దార్ సతీష్ కుమార్ ప్రతిష్టాత్మంగా డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీని పరిశీలించారు. నిరుపేదలకు అందించాలని నేరుగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉంటున్న వారి వద్దకు వచ్చి వారి సమస్యలు తెలుసుకొని మంజూరు అయిన లబ్ధిదారులు ఇంతవరకు వారి ప్లాట్స్ లోకి రాకున్నా , డబుల్ బెడ్ రూమ్ వద్ద అసాంఘిక కార్యకలాపాల వలన ఇబ్బంది పడిన తక్షణమే



మాకు మా సిబ్బందికి లేదా పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు. ఎమ్మార్వో వెంట గ్రామ పంచాయతీ అధికారులు ఉన్నారు.ఇంకా ఎవరికీ ఏమైనా సమస్యలు ఉన్న గ్రామ పంచాయతీ అధికారులకు చెప్పాలన్నారు.

---

# జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**మంచిర్యాల, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**


జిల్లాలో జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రభావిత గ్రామాలలో అవార్డుల జారీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి జాతీయ రహదారి విస్తరణలో ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ప్రభావిత గ్రామాలలో అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేసి, ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---



## రాష్ట్ర అధ్యక్షుని సమక్షంలో
# బీజేపీ నేతల తిట్ల పురాణం

**వేమనపల్లి, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం నీల్వాయిలో ఇటీవల బీజేపీ మండల అధ్యక్షుడు మధుకర్ ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు మధుకర్ కుటుంబాన్ని పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. ఈ సమయంలోనే బీజేపీ నేతల మధ్య మాటల యుద్ధం జరిగింది. వర్గపోరు ఉన్నదని నిరూపితమైంది. పెద్దపల్లి మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేతను పెద్దపల్లి బీజేపీ నేత గోమాసే శ్రీనివాస్ ఒకరిపై ఒకరు దూషించుకున్నారు. అరేయ్ అని మాట్లాడితే చెంప పగులుద్ది అని వెంకటేష్ నేత అనడంతో బట్టలూడదీసి కొడతా అని గోమాసే శ్రీనివాస్ వార్నింగ్ ఇచ్చారు. దీంతో వీరిద్దరి మధ్య పెద్ద మాటల యుద్ధం జరిగింది. ఈ క్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఇద్దరినీ సంజాయించడంతో గొడవ సద్దుమణిగింది. ఓ వైపు బీజేపీ నేతను కోల్పోయి పరామర్శించేందుకు వచ్చిన నేతలే రాష్ట్ర అధ్యక్షుడి ముందు ఒకరిపై ఒకరు దూషించుకోవడం బీజేపీ నేతల్లో చర్చంశంగా మారింది. సోషల్ మీడియాలో మీరు నీల్వాయి కి వచ్చింది కొట్టుకోవడం కోసమేనా అంటూ ప్రతిపక్ష పార్టీలా నేతలు వీడియోను వైరల్ చేయడం గమనార్హం.

---



# కబ్జాదారులకు కల్పతరువుగా కన్నాల ప్రభుత్వ భూములు

**బెల్లంపల్లి, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ భూములు కబ్జాదారులకు కల్పతరువుగా మారాయని రైతు, కార్మికుల సంఘాల ఐక్య వేదిక నాయకులు అన్నారు. మంగళవారం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గల నెమిల్ల గుట్ట పరిసర భూములను పరిశీలించారు. కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూముల కబ్జా కారులపై చర్యలు తీసుకోవాలని రైతు, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కబ్జా భూములను మంగళవారం నాయకుల బృందం సందర్శించింది ఈ సందర్భంగా బృందం ప్రతినిధులు మాట్లాడారు. నెమిల్ల గుట్ట,-60 సర్వే నంబరు, 55 ఎకరాల 18 గుంటల ప్రభుత్వ భూమి, ఇంద్రమ్మ గృహాలకు కేటాయించాలన్నారు. కన్నాల గ్రామపంచాయతీలో ప్రభుత్వ భూమిని కొంతమంది బడా వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులకు లావని పట్టా చేసి రియల్ ఎస్టేట్ చేసుకొనుటకు అనుమతి ఇచ్చారని అరోపించారు. అనుమతి ఇచ్చిన అధికారులపై చర్యలు గైకొనాలి డిమాండ్ చేశారు. గుట్టలకు పట్టాలిచ్చిన అధికారులను తక్షణమే ఉద్యోగాల నుండి తొలగించాన్నారు. ప్రభుత్వ, అసైన్డ్, భూములు, అనర్హులకు లవాని పట్టాలు, లావని పట్టాల్లో రియల్ ఎస్టేట్ వెంచర్లు, నాల పర్మిషన్ లు, గత ప్రభుత్వంలో అసైన్డ్ కమిటీలే లేవనీ, లవని పట్టాలు ఎలా ఇచ్చారనీ ప్రశ్నించారు. ఎర్రకుంట చెరువుపై అధికారులు సమగ్ర విచారణ జరిపి యధావిధిగా ఎర్రకుంట చెరువు పనులను యుద్ధ ప్రాతిపాదికన ప్రారంభించాలనీ కోరారు. తిరుమల హిల్స్ తోపాటు రెండు పేర్లతో రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ ఎమ్మెల్యే, చొరవ తీసుకుని నేమిళ్ల గుట్ట తొలగింపుకు సహకరించిన నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కన్నాల గ్రామపంచాయతీలో గల సర్వే నంబర్ 60లో 55 ఎకరాల 18 గుంటలు ప్రభుత్వ భూమిని భూమిలేని పేదలకు ఇంద్రమ్మ గృహాలకు కేటాయించాలన్నారు. లేనిపక్షంలో జరగబోయే ఆందోళన కార్యక్రమాలకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్, సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి చాంద్ పాషా, నాయకులు అంబాల మహేందర్, గోగర్ల శంకర్ పాల్గొన్నారు.

---

# 12వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**బెల్లంపల్లి, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలోని 12వ వార్డులో సబ్ స్టేషన్ ఏరియాలోని మౌలానా ఇంటి నుండి బండారి రవికుమార్ ఇంటి వరకు రూ.4 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం మాజీ కౌన్సిలర్ నెల్లి శ్రీలత రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బస్తి పెద్దలు మౌలానా, ఈగ నరసయ్య, దుంద్ర రవికుమార్, బంక కుమార్, రాము, బాబా, నియాజ్, గురజాల రాజు, ఆసిఫ్, ఠాగూర్ సునీత బాయి, ఠాకూర్ రమాదేవి, ఆకుల విజయలక్ష్మి, అస్మాకౌసర్ తదితరులు పాల్గొన్నారు.



## సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన
# విద్య అందించే దిశగా ప్రభుత్వం కృషి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్, లక్సెట్టిపేట మండల కేంద్రాలలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో అన్ని సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయులతో గుణాత్మక విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ గైర్హాజరు అయినట్లయితే, అందుకు గల కారణాలను తెలుసుకోవాలని, విద్యార్థుల హాజరు శాతం పెంపొందించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాల తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు. సెలవులు పూర్తిచేసుకుని తిరిగి పాఠశాలకు హాజరు కాని విద్యార్థుల తల్లిదండ్రులను ఫోన్‌లో సంప్రదించి విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు చర్యం తీసుకోవాలని తెలిపారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసనా సామర్థ్యాలను పరీక్షించారు. జిల్లాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలో విద్యనభ్యసించి నీట్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నిర్మల్ జిల్లాలో ఎం.బి.బి.ఎస్. సీటు సాధించిన విద్యార్థినిని స్ఫూర్తిగా తీసుకుని చదువులో రాణించాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# వార సంతలో ఓటు చోరీ అవగాహన





**బోథ్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
ఏఐసిసి పిలుపుమేరకు బోథ్ మండల కేంద్రంలో ఓటు చోరీకి వ్యతిరేకంగా వారసంతలో వివిధ వర్గాల వారిని కలిసి ఎన్నికల కమిషన్, బిజెపి పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అత్యుత్తమ భాగస్వామ్యంతో ప్రభుత్వాలను ఎన్నుకునే ఓటు హక్కును బిజెపి ప్రభుత్వం తన వ్యతిరేక శక్తులను గుర్తించి అక్రమ మార్గాల్లో వారి ఓట్లను తొలగిస్తూ, అధికారంలోకి వస్తుందని దానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు, పార్లమెంట్లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎన్నికల కమిషన్ తప్పులను సాక్ష్యాలతో ప్రజల ముందు పెట్టడని గుర్తు చేశారు, స్వయం ప్రతిపత్తిగా ఉండవలసిన ఎన్నికల సంఘం బిజెపి పార్టీకి అనుకూలంగా మారి ప్రజాతంత్ర హక్కులకు విఘాతం కలిగిస్తుందని ఇది రాజ్యాంగ వ్యతిరేకమని ప్రజాస్వామ్య హక్కుల కాపాడడం కోసం కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని, దొంగ ఓట్లను, ఓట్ చోరిని అడ్డుకొని తీరుతామని, రానున్న ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ ఎంపిటిసి చట్ల ఉమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్, దళిత కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్యాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

**యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో...**
**జన్నారం :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఓట్ చోరీకి పాల్పడిందని ఎన్ఎస్యుఐ రాష్ట్ర నాయకులు సోహెల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దాసరి గణేష్ అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాజుల సత్తయ్య, సత్యనారాయణ, కయ్యం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఆశావర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షురాలు విజయలక్ష్మి**

**ఖానాపూర్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షురాలు విజయలక్ష్మి పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ లోని మస్కాపూర్ లోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో ఆశా వర్కర్ల మహాసభ నిర్వహించారు. తొలుత ఖానాపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నుంచి సీఎంఆర్ ఫంక్షన్ హాల్ వరకు దాదాపు 300 మంది ఆశ వర్కర్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆశా వర్కర్ల మహాసభకు తెలంగాణ రాష్ట్ర సీఐటీయూ అధ్యక్షురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చాలీ చాలని జీతాలతో ఆశ వర్కర్లు పని చేస్తున్నారని వారికి తగిన జీతభత్యాలు అందడం లేదని పేర్కొన్నారు. గ్రామాలలో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉండి ఆరోగ్య సేవలు అందించడంలో వారే ముందు ఉన్నారని ఆమె తెలిపారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు తగ్గకుండా, ఇవ్వాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించి మెరుగైన సేవలను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల పట్ల తీవ్రమైన వివక్షతను ప్రదర్శిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆశా వర్కర్ల అధ్యక్షురాలు సుజాత, ఖానాపూర్ మండల అధ్యక్షురాలు స్వప్న, కమల, స్వాతి, జిల్లా ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన విద్యాధికారి

**జన్నారం, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని కొత్తపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మంగళవారం మండల విద్యాధికారి విజయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో వసతులు, విద్యార్థుల ఆహార మెనూ వంటగది, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించిన ఆయన మాట్లాడుతూ విద్యా బోధన పిల్లల చదువు క్రమశిక్షణ బాగుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బిక్కు ఉపాధ్యాయురాలు సౌందర్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

**కుభీర్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లాలో ఉపాధ్యాయ సభ్యత్వ నమోదు కార్యక్రమం విస్తృతంగా ప్రారంభమైంది. జిల్లా అధ్యక్షుడు శ్రీ దాసరి శంకర్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, ఉపాధ్యాయులు ఐక్యంగా టీఎస్ యుటిఎఫ్ లో సభ్యులుగా చేరి తమ హక్కుల కోసం, విద్యా వ్యవస్థ బలోపేతం కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వం తక్షణమే కొత్త పీఆర్సీ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పాత పీఆర్సీ గడువు ముగిసినా ప్రభుత్వం కొత్త పీఆర్సీని ప్రకటించకపోవడం వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక భారం ఎదుర్కొంటున్నారని తెలిపారు. ద్రవ్యోల్బణం పెరిగిన ఈ పరిస్థితుల్లో వేతన సవరణ అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. దాసరి శంకర్ మాట్లాడుతూ, "టీఎస్ యుటిఎఫ్ ఎల్లప్పుడూ ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతుంది. ప్రతి ఉపాధ్యాయుడు సంఘంలో చేరి తమ బలాన్ని తెలియజేయాలి," అని అన్నారు. ఈ కార్యక్రమంలో టొడియాహెట్టి భూమన్న, షైక్ ఫాజిల్, చందుల వీరేష్, గడ్డం నరేష్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి బీమా చెక్కులు పంపిణీ

**ముథోల్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన ముథోల్‌లోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం బాధిత రైతు కుటుంబ సభ్యులకు బీమా చెక్కులను పిఎసిఎస్ చైర్మన్ తీగల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు. మండలంలోని తరోడా గ్రామానికి చెందిన దత్తు, బోరిగాం గ్రామానికి చెందిన జాజికర్ బాబులు పిఎసిఎస్ బ్యాంక్‌లో పంట రుణాలను తీసుకున్నారు. అయితే వారు ఇటీవల చనిపోయారు. వారికి రుణం పొందే టప్పుడు రూ. 803 రూపాయలతో ఎల్ఐసి బీమా చేశారు .అయితే వారుఇటీవల చనిపోయారు. ఒక్కొక్కరికి మంజూరైన రూ.2లక్షల రూపాయల చెక్కులను మంగళవారం బాధిత రైతు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏ సీఎస్ ఛైర్మన్ తీగెల వెంకటేష్ గౌడ్, డైరెక్టర్ సుదర్శన్, అరుగుల లక్ష్మీ, సీఈవో సాయ రెడ్డి, బ్యాంక్ మేనేజర్ రిచారాణి, సూపర్‌వైజర్ సాయికుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# సీఎంఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

## రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సమీక్ష

**మంచిర్యాల, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళలతో కలిసి రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో లక్ష్యసాధనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను త్వరగా పూర్తిచసే విధంగా ఆయా రైస్ మిల్లర్ల నిర్వాహకులు కృషి చేయాలని, సంబంధిత శాఖల అధికారులు రైస్ మిల్లర్లను సమన్వయం చేసుకుంటూ లక్ష్యాలను పూర్తి చేసే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వం ఖరీఫ్ 2025- 26 సంవత్సరానికి సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టేందుకు సన్నాహాలు చేస్తుందని, ఈ నేపథ్యంలో రైస్ మిల్లులలో సి.ఎం.ఆర్. లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు. బ్యాంకు గ్యారంటీ, డిఫాల్టర్ గా ఉన్న రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించడం జరగదని తెలిపారు. అనంతరం రైస్ మిల్లుల వారీగా పెండింగ్ ఉన్న సి.ఎం.ఆర్. లక్ష్యాల వివరాలను సమీక్షించి త్వరగా పూర్తి చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### గర్భిణీలకు, బాలింతలకు

# పౌష్టికాహారం అందించాలి

### ఐసీడీఎస్ పీడీ రౌఫ్ ఖాన్

**జన్నారం, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
అంగన్వాడీ కేంద్రానికి వచ్చే గర్భిణీలు, చిన్నారులకు పౌష్టికాహారం అందాలా చూడాలని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, లక్షెట్టిపేట సిడిపిఓ రేష్మ సూచించారు. మంగళవారం జన్నారంలోని అటవీ శాఖ టిడిసి సెంటర్లో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లక్షడిపేట ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహార వారోత్సవాల్లో వారు పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారంతో పాటు ఆరోగ్య సూచనలు కూడా అందించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ టీచర్లు విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. బాలింతలకు సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జన్నారం ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి సింగరేణి నిధులు మంజూరు చేయాలి



**మంచిర్యాల, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
కన్నెపల్లి, భీమిని మండలాల అభివృద్ధికి సింగరేణి నిధులు మంజూరు చేయాలని మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ నర్సింగారావు కోరారు. ఎమ్మెల్యే వినోద్‌తో కలిసి సింగరేణి సీఎండీ బలరాంకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. మండలాలకు నూతన రోడ్లు, బోర్ వెల్స్, సోలార్ విద్యుత్ లైట్ల ఏర్పాటుకు నిధులు కేటాయించాలన్నారు. త్వరలో నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

# గన్యాయమూర్తిపై దాడిపై డిహెచ్పిఎస్ నిరసన



**బెల్లంపల్లి, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో దళిత హక్కుల పోరాట సమితి(డిహెచ్పిఎస్) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మంగళవారం బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. దేశ అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు 52వ ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ పై దాడి చెయ్యడానికి సిద్ధపడటం సరికాదని ఆందోళనకారులు మండిపడ్డారు. ఈ దాడినీ సనాతనంతో ముడిపెట్టడం దివాలు కోరు రాజకీయమని, దాడి చేసిన రాకేష్ కిషోర్ ను నాన్ బెయిలబుల్ సెక్షన్ కింద అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేశారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి శ్రీధర్, దేవి పోచన్న మాట్లాడుతూ.. హిందూ మతానికి తప్పుడు అర్థం ఇచ్చిన చిన్నజీయర్ ను ఏమనలేదని, ఎందుకంటె అయిన బ్రాహ్మణుడని, అదే బ్రాహ్మణుడుపై ఇలాంటి దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో డిహెచ్పిఎస్ రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం తిలక్ అంబేద్కర్, నాయకులు కుంట ప్రకాష్, కామెరా శ్రీనివాస్, రెడ్డి సారయ్య, దేవికిరణ్ లాల్, సదాలక్ష్మి, మహేష్, సందీప్, రాజేందర్, సంపత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



### కుట్టు శిక్షణపై పరీక్ష నిర్వహించి

# సర్టిఫికెట్స్ అందిస్తాం

### జిల్లా వయోజన విద్యాధికారి

**కాసిపేట, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
కుట్టు శిక్షణ తీసుకుంటున్న మహిళలకు పరీక్ష నిర్వహించి, ఉత్తీర్ణత సాధించిన వారికి సర్టిఫికెట్లు అందిస్తామని మంచిర్యాల వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్ పేర్కొన్నారు. మంగళవారం కాసిపేట మండల మండల పరిషత్ కార్యాలయంలో అక్షరాస్యత, కుట్టు మిషన్‌పై శిక్షణ ఇస్తున్న బోధకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రోజుల్లో వంద శాతం అక్షరాస్యత సాధించేందుకు కృషి చేసినందుకు అభినందించారు. మండలంలో 22 గ్రామ పంచాయతీల్లో దాదాపు 500 మందికి పైగా మహిళలకు బోధకులచే కుట్టు మిషన్ పై శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. మధ్యలోనే చదువు మానేసిన వారు ఎవరైనా ఉంటే తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా టెన్త్, ఇంటర్ అడ్మిషన్ పొందేందుకు ఈనెల 23వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం రాజ్ కుమార్, జాబ్స్ ఏపీఎం రాంచందర్, వయోజన విద్యాశాఖ సిబ్బంది సుమన్, సీసీ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

### సమాచార హక్కు చట్టం రాష్ట్ర

# అధికార ప్రతినిధిగా సతీష్ కుమార్

**బెల్లంపల్లి, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లికి చెందిన కాశి సతీశ్ కుమార్, సమాచార హక్కు చట్టం, రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. హైదరాబాద్‌లో వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు చంటి, రాష్ట్ర అధ్యక్షుడు సూర స్రవంతి ఆధ్వర్యంలో మంగళవారం ఈ పదవిని స్వీకరించారు. ప్రతి గ్రామంలో సమాచార చట్టం గురించి అవగాహన కల్పించడానికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.



# ప్రభుత్వాధీనంలో వృద్ధాశ్రమం : మండల తహసిల్దార్ సతీష్ కుమార్

**మందమర్రి, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో నిర్మించిన వృద్ధాశ్రమాన్ని ప్రభుత్వాధీనంలోకి తీసుకోవడం జరిగిందని మండల తహసిల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలో నిర్మాణం పూర్తి చేసుకున్న వృద్ధాశ్రమాన్ని నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణం పూర్తయిన వృద్ధాశ్రమాన్ని ప్రభుత్వానికి అప్పగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే నల్లాల ఓదెలు హయాంలో వృద్ధాశ్రమం నిర్మాణానికి టెండర్ పిలువగా టెండర్ దక్కించుకొని పనులు చేపట్టడం జరిగిందని నిర్మాణం పూర్తయినప్పటికీ ఇప్పటి వరకు బిల్లులు మంజూరు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. వృద్ధాశ్రమంతో పాటు, వృద్ధులకు వంట చేయడం చేయడం కోసం కిచెన్ షెడ్ నిర్మాణం చేయడం జరిగిందని అంతేకాకుండా బోర్ ఏర్పాటు చేశామని వీటికి



సంబంధించిన బిల్లులు గత పది సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. పూర్తయిన భవనాన్ని ప్రభుత్వానికి అప్పగించడం జరిగిందని ఖాళీగా ఉన్న భవనంలో అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోవడంతో భవనానికి తాళం వేయడం జరిగిందన్నారు. భవనాన్ని తహాసిల్దార్ చేతుల మీదుగా ప్రభుత్వానికి అప్పగించడం జరిగిందన్నారు.



## దేవాదాయ డబ్బులను తిరిగి రాబట్టాలి

**సారంగాపూర్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్ మండలం అడెల్లి పోచమ్మ ఆలయంలో ఆలయ డబ్బులను కాంట్రాక్టర్ నుంచి తిరిగి వసూలు చేయకపోతే ఆందోళన చేపడతామని బిజెపి జిల్లా కార్యదర్శి విలాస్ హెచ్చరించారు. మంగళవారం సారంగపూర్ లో ఆయన మాట్లాడుతూ అడెల్లి పోచమ్మ ఆలయాన్ని ప్రభుత్వం 6.60 కోట్లతో నిర్మించిందన్నారు. దేవాదాయ దేవాదాయశాఖ అడెల్లి పోచమ్మ ఆలయం సొంత నిధులను 158 కోట్ల నిధులను కాంట్రాక్టర్కు ఇవ్వడం జరిగిందని ఆ నిధులను తిరిగి ఆలయ కమిటీలో జమ చేయాలని డిమాండ్ చేశారు. నిధులు దుర్వినియోగం చేస్తే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నరేష్ వీరయ్య రాజేష్ సహాయబ్రావు తదితరులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



**ఆదిలాబాద్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

గెస్ట్ లెక్చరర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని డీఐఈవో కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ.. రెగ్యులర్ అధ్యాపకులకు సమానంగా భోధన చేస్తున్నప్పటికీ తమకు తగిన గుర్తింపు లభించడం లేదని వాపోయారు. గత 8 నెలలుగా వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొన్నారు.

## ఒప్పంద సేవల పద్ధతిలో పోస్టుల భర్తీకి 18న వాక్-ఇన్-ఇంటర్వ్యూ

**మంచిర్యాల, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ వైద్య విధాన పరిషత్, జిల్లా ఆసుపత్రుల ప్రధాన అధికారి కార్యాలయం పరిధిలోని ఆసుపత్రులలో ఒప్పంద సేవల పద్ధతిన పని చేసేందుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం పర్యవేక్షకులు ఎం.కోటేశ్వర్ తెలిపారు. 8 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు (2 జనరల్ మెడిసిన్, 1 గైనకాలజిస్ట్, 2 అనస్తీషియాలజీ, 1 పల్మనరీ మెడిసిన్, 2 పీడియాట్రిక్స్) పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందని, అభ్యర్థులు ఎం.బి.బి.ఎస్. తో పాటు సంబంధిత స్పెషలిటీలో డిగ్రీ / డిప్లమా కలిగి ఉండి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో నమోదు కాబడి ఉండాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 18వ తేదీ ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఎఫ్-24లో జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయంలో పూర్తి ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ ప్రతులతో హాజరు కావాలన్నారు.

# మీ స్వరం-మీ దార్శనికత-మా భవిష్యత్తు

**మంచిర్యాల, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రైసింగ్ విజన్ 2047లో భాగంగా మీ స్వరం - మీ దార్శనికత- మా భవిష్యత్తు నినాదంతో రాష్ట్ర పౌరులు రాష్ట్ర పురోగతిని ఊహించుకునే అంశాన్ని ప్రభుత్వంతో పంచుకోవాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల కమిషనర్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. 2047 నాటికి భారత దేశం 100 సంవత్సరాల స్వాతంత్రం జరుపుకునే నాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి, రూపొందించే దీర్ఘకాలిక రోడ్డు మ్యాప్ - తెలంగాణ రైసింగ్ విజన్ - 2047 అంశాలతో డాక్యుమెంటరీ తయారీలో భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ నెల 10వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్.ఆర్.ఐ. లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, రాష్ట్రంలోని ప్రతి ఉద్యోగి ఈ సర్వేలో పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు. ఈ నెల 25వ తేదీ వరకు జరిగే విజన్ 2047 సర్వే లో ఉద్యోగులందరూ పాల్గొనడంతో పాటు ఈ సర్వే లింక్ www. telangana.gov. in/telanganarising/, QR% కోడ్లను తమ కార్యాలయాలలో ప్రదర్శించడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రానున్న రోజులలో రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాలలో

*తెలంగాణ రైజింగ్ విజన్ 2047 సిటిజన్ సర్వేలోపాలుపంచుకోండి :
https://www.telangana.gov.in/telanganarising/
TELANGANA RISING 2047
Take Citizen Survey Now

అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం రూపొందిస్తున్న రైజింగ్ విజన్-2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో భాగస్వామ్యమై సర్వేలో పాల్గొనాలన్నారు.

## ఆదివాసీ దండారీ దర్బార్ ఉత్సవ పోస్టర్ల ఆవిష్కరణ



**కాసిపేట, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ సల్పాల వాగు వద్ద ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించే ఆదివాసీ దండారి దర్బార్ ఉత్సవాల వాల్ పోస్టర్లను మంగళవారం విడుదల చేశారు. దేవాపూర్లో అదానీ సిమెంట్ కంపెనీ ప్రెసిడెంట్ బాల గిరిధర్, హెచ్ఆర్ డిపార్ట్ మెంట్ అధికారి తిరుపతి చేతుల మీదుగా పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం దేవాపూర్ ఎస్ఐ గంగారాం చేతుల మీదుగా పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దండారీ దర్బార్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆడె జంగు, సిడం రాందాస్,పెంద్రం హన్మంతు, సోయం సూరు, ఆత్రం జంగు, మడావి ధర్మారావు, సిడం రాజు, సిడం రమేష్, మడావి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి గూడేలలో దండారీ ఉత్సవాలు షురూ

**నార్నూర్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

ఏజెన్సీ ప్రాంతమైన ఆదిలాబాద్ జిల్లా నార్నూర్, గాదిగూడ మండలాల ఆదివాసి గూడెంలలో దండారి ఉత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. నార్నూర్ మండలంలోని ఎంపల్లి గోండు గూడ గ్రామంలో ఆదివాసులు భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏత్మాసూర్ పేన్ కు సాంప్రదాయ పూజలు చేశారు. గుస్సాడి టోపీలు, డోల్, పెప్రే, తుడుం, కాలికోమ్,సూర్ణ, డప్పులు,కోలాటలకు సంబంధించిన అలంకరణ సామగ్రీలకు పూజలు చేశారు. గుస్సాడి వేషధారణ ధరించారు. దండారి ఉత్సవాలను కోల బోడి వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో నియమనిష్టలతో నిర్వహించుకుంటామని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేందోర్ అమృత్ రావు పటేల్, సంతోష్, చిత్రు, రాము,ఆనందరావు, జలపతి, జగన్నాథ్ తదితరులున్నారు.





## గోదావరిలో చిక్కుకున్న ఇద్దరిని రక్షించిన పోలీసులు


**కడెం, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

కడెం మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు మత్స్య కార్మికులు గోదావరిలో చిక్కగా మంగళవారం కడెం పోలీసులు వారిని రక్షించారు. చేపలు పట్టడానికి వెళ్లిన ఇద్దరు కార్మికులు మధ్యలో ఉండగా గోదావరిలో వరద పెరగడంతో నీటిలో చిక్కుకున్నారు. ఈ విషయాన్ని తెలిసిన పోలీసులు అక్కడికి వెళ్లి తాళ్ల సాయంతో వారిని బొడ్డుకు చేసినట్టు పోలీసులు తెలిపారు. చేపల కార్మికులను రక్షించిన పోలీసులకు జిల్లా ఎస్పీ జానకి షర్మిల అభినందించారు.

## పొగాకు ఉత్పత్తుల నివారణపై అవగాహన

**మందమర్రి, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

పొగాకు ఉత్పత్తుల నివారణ, సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలని ప్రభుత్వ వైద్యులు రమేష్, మానసలు కోరారు. పట్టణంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సిపిఆర్ పై అవగాహన కల్పించారు. సిపిఆర్ విధానం ద్వారా మనిషిని బ్రతికించవచ్చని, దీనిపై ఆరోగ్య కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, యూత్ సంస్థలు, కాలేజీ విద్యార్థులు, ప్రజలలో అవగాహన కలిగించి మరణాలు లేకుండా చూడాలని కోరారు. అదేవిధంగా పొగాకు ఉత్పత్తుల ద్వారా చాలామంది చనిపోవడం జరుగుతుందని, ముఖ్యంగా లంగ్ క్యాన్సర్, నోటి క్యాన్సర్, వంటి వాటికి కారణవటువుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా పొగాకు వాడకం అభివృద్ధికి ఆటంకం అనే నినాదంతో చర్యలు చేపట్టడం జరిగిందని పొగాకు ఉత్పత్తులైన తంబాకు, గుట్కా, బీడీ, మత్తు, వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. హానికరమైన పొగ వలన మన శరీరంలోని అవయవాలు దెబ్బ తింటాయన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లింగారెడ్డి, జిల్లా మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఓటమికి కారణం అదే

### ఏఐసీసీ పరిశీలకులు అజయ్ సింగ్

**ఆదిలాబాద్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ పార్టీ పని తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకే సంఘటన్ శ్రుజన్ అభయాన్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు ఏఐసీసీ పరిశీలకులు అజయ్ సింగ్ అన్నారు. అందరూ కలిసి గొప్పగా కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారీ దాకా భారత్ జోడో యాత్ర చేపట్టి రాహుల్ గాంధీ చారిత్రాత్మక ఘట్టాన్నిఆవిష్కరించారన్నారు. రానున్న బీహార్ హర్యానా లోనూ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేసారు. మోదీ గత ఎన్నికలలో అబ్ కీ బార్ చార్ సౌ పార్ అన్నారని కాని కష్టం మీద 250 సీట్లు దాటాయన్నారు. నల్లధనాన్ని బయటికి తీస్తానని ప్రగల్భాలు పలికి కార్పోరేట్లకు కోట్ల రుణాలు మాఫీ చేసారన్నారు. అన్నం పెట్టే అన్నదాతకు మాత్రం రుణ మాఫీ చేయలేదని విమర్శించారు. 2004 లో కాంగ్రెస్ ఇక్కడ గెలిచిందని ఆ తర్వాత ఓటమికి నేతల మధ్య సఖ్యత లేకపోడమే అన్నారు. కాంగ్రెస్ శ్రేణులంతా కలిసి కట్టుగా ఉంటే ఆదిలాబాద్ లో గత ఎన్నికలలో పార్టీ ఓడిపోయేదే కాదన్నారు. డీసీసీ అభ్యర్ధి నియామకం విషయంలో అందరి



అభిప్రాయం తీసుకుంటామని తెలిపారు. ఎవర్ని నియమిస్తే బాగుంటుందో చెప్పాలని కోరారు. అనంతరం మండలం, బ్లాక్, తాలూకా లెవల్లో అధ్యక్షుల నియామకం చేపడతామన్నారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, సంఘటన్ శ్రుజన్ అభియాన్ సమన్వయ కర్త గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, కార్యక్రమ కోఆర్డినేటర్ సేవా దళ్ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్, ఆదిలాబాద్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి,డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, మాజీ ఎంపీ సోయం బాపూరావు, బాపూరావు, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ,ఏఐసీసీ మెంబర్ నరేష్ జాదవ్, బోథ్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి ఆడె గజేందర్ పాల్గొన్నారు.



# భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూభారతి, సదా బైనామా, జనన-మరణ ధ్రువపత్రాలు, కుల-ఆదాయ-నివాస ధ్రువపత్రాలు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఎలక్షన్ ఫారమ్ పెండెన్సీలు, ప్రజావాణి, సిఎం ప్రజావాణి, కాళేశ్వరం ప్రాజెక్ట్ 28వ ప్యాకేజీ, సదర్ మాట్ బ్యారేజ్ భూసేకరణ, ఇసుక అక్రమ రవాణా వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలంలో పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను వారానికొకసారి సమీక్షించి వేగంగా పరిష్కరించాలని, ప్రజలు సమర్పించిన దరఖాస్తులు ఎక్కువకాలం పెండింగ్‌లో ఉండకుండా చూడాలని ఆదేశించారు. మండలాల వారీగా ఉన్న పెండింగ్ దరఖాస్తులు, ఇప్పటివరకు పరిష్కరించిన కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూ భారతి వ్యవస్థలో సాంకేతిక సమస్యల వలన జాప్యం జరిగితే, తక్షణమే సాంకేతిక సహాయం పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సదా బైనామా దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదని, సంబంధిత అర్జీదారులకు నోటీసులు జారీ చేసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి, వేగంగా ఫైనల్ చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు గ్రామస్థాయికి వెళ్లి దరఖాస్తులను ప్రత్యక్షంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ శాఖ ప్రజలకు అత్యంత దగ్గరగా ఉండే శాఖ. భూమికి సంబంధించిన సమస్యలను ప్రజల సంతృప్తి కలిగేలా పరిష్కరించడం ప్రతి అధికారికి బాధ్యతని కలెక్టర్ స్పష్టం చేశారు. పౌరసేవల జారీలో వేగం అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. కుల, ఆదాయ, నివాస, జనన, మరణ ధ్రువపత్రాలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, పైస్థాయికి పంపాలని ఆదేశించారు. పౌరసేవల గుర్తింపు పత్రాల జారీలో ఆలస్యం చేయరాదని, ప్రజలు దరఖాస్తు చేసిన వెంటనే పరిశీలించి ధ్రువపత్రాలు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం భారీ వర్షాలు, వరదలు వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు ప్రత్యేక విపత్తు సహాయక కిట్లను కలెక్టర్ తహసీల్దార్లకు అందజేశారు. ఈ కిట్లలో అవసరమైన వస్తువులు, రక్షణ సామగ్రి, తక్షణ సహాయ సామగ్రి ఉన్నాయి. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి,



డిప్యూటీ కలెక్టర్ రాకేష్, తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# దరఖాస్తులను పరిష్కరించాలి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్‌లతో రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు, సాదా బైనామా దరఖాస్తులు, వివిద అభివృద్ధి పనుల కోసం సేకరించి భూములు, దేవాదదాయ, వక్ఫ్, సీలింగ్ భూముల వివరాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి పనులు, నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, రహదారులు, జాతీయ రహదారుల నిర్మాణాలలో ముంపుకు గురైన భూముల వివరాలు, ప్రభుత్వ భూములు, దేవాదాయ, వక్ఫ్, సీలింగ్ భూములు, నిషేధిత జాబితాలో గల భూముల వివరాలతో స్పష్టమైన నివేదిక త్వరగా సమర్పించాలని తెలిపారు. భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతీ దరఖాస్తునను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. సంబంధిత వారసులకు, దరఖాస్తుదారుడికి నోటీసులు అందజేయాలని చెప్పాఉరు. దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాదా బైనామా ప్రక్రియలో దరఖాస్తులకు సంబంధిత యజమానులకు నోటీసులు అందించాలని సూచిం చారు. దరఖాస్తులు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# విద్యార్థులకు బోధనలో ఎలాంటి ఇబ్బందులు కలగొద్దు

## డిప్యూటీ సీఎం మల్లుబట్టి విక్రమార్క



**నిర్మల్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల విద్యా బోధనలో ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లుబట్టి విక్రమార్క ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పరిస్థితులపై మంగళవారం హైదరాబాదులో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ఉన్న సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం చేయాలని ఆదేశించారు. విద్యార్థుల విద్యా బోధనలో ఏ విధమైన ఆటంకాలు లేకుండా చూడాలని, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలతో సమన్వయం కలిగి విద్యార్థుల ప్రయోజనాలను కాపాడాలని సూచించారు. ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఉత్తమ మౌలిక వసతులతో విద్య అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ఈ పథకం అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, డీఈవో భోజన్న, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల అధికారులు దయానంద్, అంబాజీ, మోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా చర్యలు

## వీడియోకాన్ఫరెన్స్ జిల్లాల కలెక్టర్‌లతో డిప్యూటీ సీఎం మల్లుబట్టి విక్రమార్క



**ఆసిఫాబాద్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర సాంఘీక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్‌లు, షెడ్యూల్డ్ కులాలు, అధికారులతో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పఠశాలల పథకం కింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు దృష్టి సారించాలని చెప్పారు. వారికి అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతులను అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు. సమస్యలు ఉంటే ఆయా పాఠశాలల యజమానులతో చర్చించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని విద్యా సంవత్సరానికి ఎలాంటి ఆటంకం కలగకుండా కృషి చేయాలన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని వీసీ హాల్ నుంచి కలెక్టర్ వెంకటేష్, దోత్రే, గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా మైనార్టీ అధికారి నదీమ్ అహ్మద్, ఎస్సీ అభివృద్ధి అధికారి మండల్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో భాగంగా ఎంపికైన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**కాసిపేట, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కళాజాత కళాకారులు పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రంతో పాటు చిన్న ధర్మారం, కోమటిచేను గ్రామాల్లో మంగళవారం కళాజాత కార్యక్రమం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు, ఓటు హక్కు వినియోగంపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు కలిగి ఉండడం, బాధ్యతగా ఓటు వేయడం అనే అంశాలపై ఓటు విలువ కోసం అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కళాకారులు ముల్కల్ల మురళి, లచ్చున్న, రమేష్, వెల్తురు పోశం, రామటెంకి రాజ తిరుపతి, గొడిసెల కృష్ణ, చేగొండ నిరోషా, మిట్టపల్లి సంధ్య, ఎండీ తస్లీమా సుల్తానా పాల్గొన్నారు.





# విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి



**జైనూర్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లాలోని జైనూర్ మండలంలో గల ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలో సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే విధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద మండల కేంద్రంతో పాటు దాబోలి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని, నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులకు సూచించారు. గిరిజన ప్రాంతాలలో పేదలకు నాణ్యమైన గృహాలను సకాలంలో అందించడం ప్రభుత్వ లక్ష్యంగా పని చేయాలని తెలిపారు. అంతకు ముందు జిల్లాలోని సిర్పూర్ (యు) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండలంలోని జామిని గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, ప్రీ ప్రైమరీ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల హాజరు, మౌలిక వసతుల కల్పన, విద్యా బోధన తీరు, హాజరు పట్టికలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. పాఠశాలలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, విద్య శాఖ అధికారులు, సంబంధిత మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వర్గీకరణ పేరుతో

# దేశవ్యాప్తంగా కుట్ర

## మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు రత్నాకర్

**ఆదిలాబాద్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)** ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల్లో ఐక్యతను దెబ్బతీసే కుట్ర జరుగుతోందని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ రత్నాకర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అత్యుత్సాహంతో చేపట్టిన ఎస్సీ వర్గీకరణను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఆదిలాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీజేపీ పాలిత ప్రాంతాల్లో వర్గీకరణ అమలు చేయకుండా కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే అమలు చేయడం సరికాదని, 59 కులాలున్న ఎస్సీలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. జాతీయస్థాయిలో చేపట్టే వర్గీకరణ వ్యతిరేక ఉద్యమానికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు బల్లెం లక్ష్మణ్, ప్రభాకర్ రావు, బాలశౌరి,శరత్,ప్రేమ్ బాబు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# 108 వాహనంలో ప్రసవం.. తల్లీబిడ్డా క్షేమం



**జన్నారం, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)** జన్నారం మండలంలోని సోముగూడెం గ్రామానికి చెందిన టి. భారతి పండంటి ఆడ శిశువికి జన్మనిచింది. మొదటగా వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జన్నారంకు వచ్చారు. అక్కడి నుండి 108 వాహనంలో లక్సటిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తంలిస్తుండగా మార్గమధ్యలో పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో వారు వాహనాన్ని అపి డెలివరీ ఆమెకు డెలివరీ చేశారు. ఈ క్రమంలో భారతి పండంటి ఆడ శిశువుకు జన్మనిచ్చిందని 108 సిబ్బంది ఈఎంటి జాడి రమేష్, పైలట్ గంగాధర్ తెలిపారు. పుట్టిన శిశువును, తల్లిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడం జరిగిందన్నారు. తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. సందర్భంగా 108 సిబ్బందిని భారతి కుటుంబ సభ్యులు అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు.

# బస్సుపైకి ఎక్కి యువకుడు హల్ చల్



**ఖానాపూర్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం లోని గోసంపల్లె గ్రామంలో మంగళవారం గుగులవత్ శ్రీధర్ అనే యువకుడు ఆర్టీసీ బస్సు పైకి ఎక్కి హల్చల్ చేసిన ఘటన చోటు చేసుకుంది. వివరాలకై ఖానాపూర్ నుండి గోసంపల్లి గ్రామం మీదుగా జగిత్యాల్ జిల్లాకు వెళ్లే ఆర్టీసీ బస్సు పైకి మతిస్థిమితం లేని గుగ్లావత్ శ్రీధర్ అనే యువకుడు బస్సు పై ఎక్కి హల్చల్ చేశాడు. మతిస్థిమితం లేని యువకుడు ఆర్టీసీ బస్సు పై హల్చల్ చేయడంతో గ్రామస్తులు అతనిని దింపడానికి నానా తిప్పలు పడ్డారు. అయినా దాదాపు రెండు గంటలు పాటు ఆర్టీసీ బస్సు ఆగిపోవడంతో బస్సులో ఉన్న ప్రయాణికులు, వచ్చిపోయే వాహనదారులకు ఇబ్బందులకు గురయ్యారు. యువకుడిని ఆర్టీసీ బస్సు పై నుండి దింపడానికి ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్, పోలీస్ సిబ్బందికి ఫిర్యాదు చేయగా ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పోలీసులు, గ్రామస్తులు, నాన్న తంటలు పడి ఎట్టకేలకు బస్సు పై నుండి మతిస్థిమితం లేని యువకుడు శ్రీధర్‌ను బస్సుదింపి కుటుంబ సభ్యులకు అప్పగించారు.



# ఓర్వలేకనే తప్పుడు కేసులు బనాయిస్తున్నారు

## కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి

**బెల్లంపల్లి, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)** బీజేపీ తెలంగాణలో రోజు రోజుకు ప్రజాధారణ పొందుతూ ఎదుగుతుంటే ఓర్వలేకనే నాయకులపై తప్పుడు కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని కరీంనగర్ జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగిడి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం నిల్వాయి గ్రామంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ గుండాల అగడలకు అవమానంతో ఆత్మహత్య చేసుకున్న వేమనపల్లి బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు ఏటి మధూకర్ కుటుంబాన్ని కరీంనగర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్‌లతో కలిసి పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక బీజేపీ పార్టీ ఎదుగుదలను ఓర్వలేక దాడులు చేస్తూ అనచివేత ధోరణి అవలంబిస్తుందన్నారు. ఇలాంటి పార్టీలకు గతంలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు. వెంటనే మండల పార్టీ అధ్యక్షుడు ఆత్మహత్యకు కారణమైన కాంగ్రెస్ గూండాలను వెంటనే అరెస్ట్ చేయాలని, అలాగే నిర్లక్ష్యం వహించిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మధూకర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మధూకర్ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో బీజేపీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నారాయణ, పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేశ్వర్ రెడ్డి, గన్నేరువరం పార్టీ మండల అధ్యక్షులు నికేష్, ఇల్లంతకుంట మండల పార్టీ మండల అధ్యక్షులు అనిల్, చొప్పదండి మండల పార్టీ అధ్యక్షులు మహేష్. కొండల్ రెడ్డి, చంద్రగిరి వేణు, కైలాస నవీన్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి



**సిర్పూర్ (యు), అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)** పాఠశాలలో అదనపు తరగతి గదుల పనులు త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను మంగళవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు అదనపు తరగతి మంజురు అయిందని పనులను ప్రారంభించి సకాలంలో పూర్తి చేయలని అధికారులను ఆయన ఆదేశించారు. నూతన భవన నిర్మాణం కావాల్సిన స్థలాని పరిశీలించారు. పాఠశాలలో తాగు నీటి సమస్యపై అధికారులను ఆడిగి తెలుకున్నారు. తాగు నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎంపీడీవో కృష్ణారావును ఆదేశించారు. తాగు నీటికు విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సిర్పూర్(యు), లింగాపూర్ కేజీబీవీ పాఠశాలలలో ఉన్న నీటీ సమస్యను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదిలో కుర్చుని విద్యార్థులకు బోధస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు పాఠలు బోధించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, ఎంఈవో కుడ్మేత సుధాకర్, మాజీ ఎంపీపీ ఆత్రం దౌలత్‌రావు, మాజీ ఎంపీటీసీ ఆత్రం గోవింద్‌రావు, మాజీ సర్పంచ్ ఆర్క నాగోరావు, జేఈ శశిధర్, నాయకులు ఆత్రం నాగోరావు, సిడం సుబాష్, ఉపాధ్యాయుడు భూమన్న తదితరులు పాల్గొన్నారు.

## 'రాజా సాబ్' లేట్ కి బన్ని సినిమానే కారణం?



ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా "రాజా సాబ్" మొదటగా 2025 ఏప్రిల్ 10న థియేటర్లలోకి రావాల్సింది ఈ సినిమా, కానీ విడుదల మళ్లీ మళ్లీ వాయిదా పడుతూ వస్తోంది. తాజాగా అయితే, ఈ చిత్రం 2026 సంక్రాంతికి, అంటే జనవరి 9, 2026న విడుదలకు టార్గెట్ చేస్తున్నారు. మేకర్స్ఇంతవరకు ఆలస్యం వెనుక ప్రభాస్ బిజీ షెడ్యూల్ లేదా షూటింగ్ సమస్యలే కారణమని అంతా భావించారు, కానీ అసలు కారణం వేరే ఉంది. చిత్ర నిర్మాత విశ్వ ప్రసాద్ తాజా ఇంటర్వ్యూలో చెప్పారు.. షూటింగ్ ఆలస్యం కాదు, వీఎఫ్ఎక్స్ డిపార్ట్‌మెంట్ వల్లే మొత్తం జాప్యం జరిగిందని. ఈ సినిమా కోసం ఓ సీనియర్ VFX సూపర్‌వైజర్‌ను నియమించారు. కానీ నెలల తరబడి ఆయన ఒక్క సీన్‌కి కూడా విజువల్ ఎఫెక్ట్స్ ఫినిష్ చేయలేదు. మరింత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, అదే వ్యక్తి పుష్ప 2 వంటి ఇతర పెద్ద ప్రాజెక్టులపై కూడా పనిచేస్తుండటంతో, రాజా సాబ్ పనుల్లో జాప్యం మరింత పెరిగింది. నిర్మాత మాట్లాడుతూ, "వర్క్ స్పీడ్ కోసం అతనిపై ఒత్తిడి తేవగానే ఆ టెక్నీషియన్ ప్రాజెక్ట్ వదిలేస్తానంటూ బెదిరించాడు" అని వెల్లడించారు. ఈ VFX సూపర్‌వైజర్‌తో రాజమౌళి కూడా ఇటీవల వర్క్ చేయడం ఆపేశారట. అంటే ఇది ఒకసారి మాత్రమే కాదు, వరుస ప్రాజెక్టులపై ఈ టెక్నీషియన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరించడంలో సమస్యలున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో, నిర్మాత విశ్వ ప్రసాద్ తన సొంత VFX టీమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ కొత్త టీమ్ ఇప్పటికే "మిరాయ్" సినిమా కోసం పని చేసి, మంచి ఫీడ్ బ్యాక్ అందుకుంది. ఇప్పుడు అదే టీమ్ రాజా సాబ్ పనులు చేస్తున్నది. "మిరాయ్" విజువల్ ఎఫెక్ట్స్ కి వచ్చిన ప్రశంసలు చూస్తుంటే, రాజా సాబ్ కూడా గ్రాఫిక్స్ పరంగా అద్భుతంగా ఉండబోతోంది అని నమ్మకంగా చెప్పొచ్చు. ఇకపై విడుదల వాయిదా ఉండదని, ఈసారి ఖచ్చితంగా సంక్రాంతికి ప్రభాస్ మాస్ అవతారాన్ని చూస్తామని అభిమానులు ఆశిస్తున్నారు. రాజా సాబ్ ప్రభాస్ కెరీర్‌లో మరో భారీ హిట్ అవ్వాలని ఫ్యాన్స్ కోరుతున్నారు.

## 'Dude'తో నేహా శెట్టి ఫేట్ మారనుందా..?



తెలుగు ప్రేక్షకులకు బాగా పరిచయం అయిన హీరోయిన్ నేహా శెట్టి ఇప్పుడు తన కెరీర్‌ను మరోసారి నిలబెట్టుకోవాలనే ఆశతో ఉంది. 'DJ టిల్లు' సినిమాలో రాధిక పాత్రతో ఆమెకి వచ్చిన గుర్తింపు ఎంత చెప్పినా తక్కువే. అయితే ఆ తర్వాత వచ్చిన సినిమాల్లో ఆమెకు ఎక్కువగా గుర్తింపు రాలేదు. DJ టిల్లు తర్వాత, నేహా 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి', 'OG' స్పెషల్ సాంగ్, 'టిల్లు స్క్వేర్' కామియో లాంటి ప్రాజెక్టుల్లో కనిపించినా, అవి ఆమె కెరీర్‌కు బలాన్ని చేకూర్చలేకపోయాయి. పాన్ ఇండియా సినిమాలు వస్తున్న ఈ కాలంలో మంచి పాత్రలు అవసరం, కానీ ఆమె చేసిన పాత్రలు చిన్న పాత్రలుగా మిగిలిపోయాయి. ప్రస్తుతం నేహా, ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తున్న 'Dude' అనే సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకుంది. ఈ సినిమా ట్రైలర్, టీజర్ చూస్తుంటే నేహాకు మంచి స్కోప్ ఉన్న పాత్ర దక్కిందని అర్థమవుతోంది. పాత్రకు సరైన ఎలివేషన్ ఉంటే, ఆమెకి ఇది కెరీర్ టర్నింగ్ పాయింట్ అయ్యే అవకాశం ఉంది. 'డ్రాగన్' సినిమాతో కయాదు లోహార్ గుర్తింపు పొందినట్లుగానే, 'Dude' ద్వారా నేహాకు కూడా అలాంటి గుర్తింపు రాగలదా? అన్నది ఆసక్తికరమైన విషయంగా మారింది. నేహా ప్రస్తుతం ఈ సినిమాను సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ప్రమోట్ చేస్తూ, ఆడియెన్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. ట్రెండింగ్ ఫోటోలు, పోస్టర్లు షేర్ చేస్తూ సినిమా మీద హైప్ పెంచుతోంది. ఇప్పటివరకు ఆమె పాత్రను పూర్తిగా రివీల్ చేయలేదు గానీ, ట్రైలర్‌లో కొన్ని సీన్స్ చూస్తే, ఆమె క్యారెక్టర్ లో బలమైన ఎమోషన్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు నేహా శెట్టి మంచి పాత్రలు చేసినా, పెద్దగా గుర్తింపు రాలేదు. కానీ Dude మంచి ఎంటర్‌టైన్ చేసే మూవీగా కనిపిస్తోంది. నేహా పాత్రకు బలం ఉంటే, ఈ సినిమా ఆమెకు స్టార్ హీరోయిన్‌గా మారే మార్గాన్ని అందించవచ్చు. నేహా శెట్టి 'Dude' సినిమాతో తన స్థానం నిలబెట్టుకోవాలనే ఆశతో ఉంది. ట్రైలర్‌లో ఆమె పాత్రకి మంచి పొటెన్షియల్ ఉందనిపిస్తోంది. అక్టోబర్‌లో విడుదలయ్యే ఈ సినిమా ఆమె కెరీర్‌ను మలుపు తిప్పుతుందా? అన్నది వేచి చూడాల్సిందే.

## శ్రీలీల షాకింగ్ సర్‌ప్రైజ్!




టాలీవుడ్‌లో ఇప్పుడు బిజీగా ఉన్న యంగ్ హీరోయిన్‌లలో శ్రీలీల టాప్ ప్లేస్‌లో ఉంది. స్టార్ హీరోలతో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ, సక్సెస్ ఫ్లాప్‌లకీ లెక్కచెయ్యకుండా కెరీర్‌ను జెట్ స్పీడ్‌తో నడిపిస్తూ వస్తోంది. అయితే తాజాగా ఆమెపై ఓ క్రేజీ అప్‌డేట్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. శ్రీలీల తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ స్టైలిష్ పోస్టర్ షేర్ చేసింది. ఇందులో ఆమె "ఏజెంట్ మిర్చి") లుక్‌లో కనిపించింది. బ్లాక్ కాస్ట్యూమ్, గోగుల్స్, చేతిలో గన్ పట్టుకుని ఉన్న శ్రీలీల స్టైల్ చూసి ఫ్యాన్స్ ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఇది సినిమాకి సంబంధించిన పోస్టరా? లేక వెబ్ సిరీస్ ప్రోమోషనా? అనే చర్చలు మొదలయ్యాయి.ఇంకా ఆసక్తికరంగా.. శ్రీలీల ఆ పోస్టర్‌తో పాటు 'అక్టోబర్ 19న అసలు సీక్రెట్ బయటపడుతుంది' అంటూ క్యాప్షన్ పెట్టింది. దీంతో ఆ రోజు ఏం రాబోతోందోనని ఫ్యాన్స్ కౌంట్ డౌన్ మొదలు పెట్టేశారు. ఇదిలా ఉండగా, ఇండస్ట్రీలో వినిపిస్తున్న టాక్ ప్రకారం ఇది ఓ హిందీ ప్రాజెక్ట్ అయ్యే అవకాశం ఉందట. పాన్ ఇండియా స్థాయిలో శ్రీలీల ఈ ప్రాజెక్ట్‌తో అడుగుపెడుతోందని, ఇది ఆమె కెరీర్‌కు కీలక మలుపు కావచ్చని టాక్. ఇటీవలే శ్రీలీలకు తెలుగు చిత్రాలతో పాటు తమిళం, కన్నడ, హిందీ నుంచి కూడా ఆఫర్లు వస్తున్నాయని సమాచారం. అలాంటిది ఏజెంట్ మిర్చి లుక్‌తో ఆమె బాలీవుడ్ ఎంట్రీ ఇస్తుందా? అనే ఉత్కంఠ పెరిగింది. ఫ్యాన్స్ మాత్రం ఈ లుక్‌కి ఫిదా అవుతూ, ఆమె ఓ యాక్షన్ థ్రిల్లర్‌లో నటిస్తుందేమోనని గెస్ కొడుతున్నారు. గతంలో శ్రీలీలను ఎక్కువగా లవ్, ఫ్యామిలీ డ్రామాల పాత్రల్లో చూసిన ప్రేక్షకులకు ఇది ఒక కొత్త షేడ్ అని చెప్పాలి. ఇంతకీ "ఏజెంట్ మిర్చి" రహస్యం ఏంటి? అక్టోబర్ 19న ఏం జరుగబోతోంది? అన్నది త్వరలోనే తెలుస్తుంది.



## ప్రతీ సీన్ క్లైమాక్స్

ప్రదీప్ రంగనాథన్, మమితా బైజు ప్రధాన పాత్రల్లో నటించిన "డుడ్" సినిమా త్వరలో థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన పాటలు, ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. ముఖ్యంగా సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ ఇచ్చిన ట్యూన్స్ మ్యూజిక్ లవర్స్‌కి బాగా నచ్చాయి.తాజాగా ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా మమితా బైజు మీడియాతో మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ, "డూడ్ కథ నాకు చాలా నచ్చింది. దర్శకుడు కీర్తిశ్వరన్ కథను వివరించగానే ఓకే చెప్పేశా. 'ప్రేమలు' సినిమా తర్వాత 'డుడ్' టీమ్ నన్ను సంప్రదించగా, వెంటనే ఒప్పేసుకున్నాను. ఇందులో నేను పోషించిన 'కురల్' అనే క్యారెక్టర్ చాలా స్ట్రైట్ ఫార్వర్డ్‌గా ఉంటుంది. ఆ పాత్రని చేయడం నాకు కాస్త టఫ్ గా అనిపించింది" అని చెప్పారు. "ఆయన చాలా ఎనర్జిటిక్ పర్సన్. ఎవరితోనైనా బాగా కలిసిపోతారు. ఎలాంటి ఈగో లేదు. అందుకే పని చేయడం చాలా కంఫర్ట్‌గా అనిపించింది. ఆయనకి ప్రేక్షకుల్లో బాగా కనెక్షన్ ఉంటుంది. డుడ్‌లోనూ అతని పెర్ఫార్మెన్స్‌కి అభిమానులు కచ్చితంగా ఫిదా అవుతారు" అన్నారు. ఈ సినిమాను మమితా బైజు పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అంటూ పేర్కొన్నారు. యువతకు బాగా కనెక్ట్ అయ్యే అంశాలతో పాటు కుటుంబంతో కలిసి చూసేలా ఎమోషన్స్, వినోదం ఇందులో చాలా బాగా కుదిరాయని అన్నారు. "ఈ దీపావళికి 'డుడ్' సినిమా థియేటర్లలో చూసే ప్రేక్షకులకు మంచి ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది. ప్రతి సీన్ ఎనర్జీ గా, ఫన్‌గా ఉంటుంది. డుడ్ ఓ ఫుల్ ఫన్ రైడ్ అవుతుంది" అని చెప్పింది మమితా బైజు. మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, అక్టోబర్ 17న తెలుగు, తమిళ భాషల్లో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.



# అమరవీరుడు ఆర్ శంకర్ జ్ఞాపకార్థం బ్యారక్ ప్రారంభం

- ఫ్లాగ్ డే వారోత్సవాలలో భాగంగా నిర్వహణ
- కుటుంబసభ్యుల సమక్షంలో బ్యారక్ ప్రారంభం
- ఉట్నూర్ సబ్ డివిజనల్ అధికారులతో నేర సమీక్ష
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

అక్టోబర్ 21 ఫ్లాగ్ డే వారోత్సవాలలో భాగంగా జిల్లా నందు సంఘవిద్రోహశక్తులతో పోరాడి అసువులు బాసిన అమర వీరుల జ్ఞాపకార్థం ఈరోజు ఉట్నూర్ నందు అమరవీరుడు ఆర్ శంకర పేరుపై బ్యారక్‌ను ప్రారంభించడం జరిగింది. ఆర్ శంకర్ 1999వ సంవత్సరంలో బోథ్ నందు సంఘ విద్రోహశక్తులతో పోరాడి అసువులు బాసిన విషయాన్ని జ్ఞాపకం చేశారు. ఆర్ శంకర్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఈరోజు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మరియు ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ అధికారులు సమక్షంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి బ్యారక్ ను ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా ఉట్నూర్ సబ్ డివిజనల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, ముఖ్యంగా మండలాలలో ప్రజలతో రైతులతో సత్సంబంధాలను మెరుగుపరుచుకోవాలని యువతకు ప్రజలకు ఆదివాసీలకు గాంజాయి మాదక ద్రవ్యాల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వాటి వల్ల కలుగు అనర్ధాలపై చైతన్య పరచాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా గుడుంబా పేకాట మట్కా లాంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేకంగా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. బాధితులు సమర్పించడం ఫిర్యాదుల పట్ల తీసుకోవలసిన చర్యలపై సిబ్బంది చేసిన విధి విధానాలపై క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. అదేవిధంగా దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసుల వివరాలు వాటి స్థితిగతులు దర్యాప్తు పూర్తి చేసిన కేసుల వివరాలు ప్రతి ఒక్కదానిపై పరిశీలన చేసి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలాలలో ప్రభుత్వ రాయితీ బియ్యం అక్రమార్కుల పాలు కాకుండా పర్యవేక్షించాలని సూచించారు. రాత్రి సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ వాహనాల ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా డయల్ 100 ద్వారా పెట్రో కార్ ద్వారా సాయంత్రం సమయాలలో గస్తీ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. బాధితుల ఫిర్యాదుల పట్ల బాధ్యతయుతంగా



వ్యవహరిస్తూ వారి సమస్యలపై సత్వరమే పరిష్కారం లభించే దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఉట్నూర్ సీఐ ఎం ప్రసాద్, నార్నూర్ సీఐ పి ప్రభాకర్,ఆర్ శంకర్ భార్య ఆర్ దూరి భాయ్, కుమార్తె నిర్మల, ఎస్సైలు సాయన్న, ప్రవీణ్ ,అఖిల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి పోటీలకు

## మోడల్ స్కూల్ విద్యార్థి

**మంచిర్యాల, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థి సాయి ప్రదీప్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ముత్యం బుచ్చన్న, పీడీ సుదీప్ మంగళ వారం తెలిపారు. నిర్మల్ జిల్లాలో జరిగిన ఎస్జీఎఫ్ అండర్ 17 వాలీబాల్ బాలుర విభాగంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో మంచిర్యాల రాజీవ్ నగర్ తెలంగాణ మోడల్ స్కూల్ ఇంటర్ ఫస్ట్ ఇయర్ సీఈసీ విద్యార్థి సాయి ప్రదీప్ ప్రతిభ కనబర్చి ఈ నెల 15 నుంచి 17 వరకు పటాన్ చెరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. సాయి ప్రదీప్‌ను కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.



# విద్యార్థులు, యువతకు పోటీలు

**ఆసిఫాబాద్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని విద్యార్థులకు, యువతకు, ఔత్సాహిక ఫొటో, వీడియోగ్రాఫర్లకు ఈ నెల 21 పోలీసు ఫ్లాగ్ డే (అమర వీరుల దినోత్సవం)ను పురస్కరించుకుని పోటీలు నిర్వహించనున్నామని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. ఔత్సాహికులు ఎవరైనా పాల్గొనే విధంగా జిల్లా పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫొటోలు లేదా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూడనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాలలో పోలీసుల సేవ, ఇతర పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలపై మూడు నిమిషాలకు తగ్గకుండా షార్ట్ వీడియోలను రూపొందించాలని చెప్పారు. అదే విధంగా పోలీసులు చేసినటువంటి సేవల ఫొటోలను (10/8 సైబ్) అందించాలని సూచించారు. ఉత్తమంగా ఉన్న మొదటి మూడు ఫొటోలను, వీడియోలను జిల్లాలో బహుమతి ప్రదానం చేస్తూ రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామని చెప్పారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే విధంగా అర్హత లభిస్తుందని తెలియజేశారు. ఈ ఫొటోలను, వీడియోలను అక్టోబరు 23వ



తారీకు లోగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఐటీ కోర్ విభాగంలో (ఐటీ కోర్ కో ఆర్డినేటర్ 9712670527) ఫొటోలు, పెన్ డ్రైవ్‌లో వేసి షాఫ్ట్ ఫిలింను అందజేయాలన్నారు. కాగా పోలీసు ఫ్లాగ్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లాలోని విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దు భాషలో 6వ తరగతి నుంచి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చని అన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబరు 28లోగా సమర్పించాలని సూచించారు.

# నేరస్తులకు శిక్ష పడేలా చూడాలి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలనిఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం నెలవారి సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదన్నారు. పోలీసు అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూకోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది నిరంతరం గస్తీ కాస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న పలు కేసుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సస్పెక్ట్ షీట్, రౌడీ షీట్‌లలో నమోదైన వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ పంట భూముల్లో గంజాయి సాగు నిర్మూలన కోసం పోలీసు సెర్చ్ టీమ్స్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ముఖ్యమైన అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజల్లో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలన్నారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంతికేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరిగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. దీపావళి పండగ నేపథ్యంలో బాణా సంచా దుకాణాలు ఏర్పాటు చేసే ప్రాంతాల్లో పర్యవేక్షణ నిర్వహించి ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. పోలీసు షీ టీంలు తనిఖీలు నిర్వహించి రద్దీ ప్రాంతాల్లో పర్యవేక్షించాలని సూచించారు.

# వ్యర్థాలు తీయక.. దుర్వాసన వీడక

- కంపుకొడుతున్న కాలనీలు.. రహదారులు
- నీరుగారుతున్న ఇంటింటి చెత్త సేకరణ లక్ష్యం
- రహదారులను ముంచెత్తుతున్న చెత్తాచెదారం

**బెల్లంపల్లి, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

ద్వితీయ శ్రేణి మున్సిపాలిటీగా పేరొందిన బెల్లంపల్లి బల్దియాలో చెత్త తొలగింపుపై అంతులేని నిర్లక్ష్యం కనిపిస్తోంది. బల్దియాలో 34 వార్డులుండగా కొన్ని వార్డుల్లో మాత్రమే పేరుకుపోయిన చెత్త నిలువలను తొలగిస్తున్నారనే అపవాదును మూటగట్టుకుంటోంది. కొన్ని మున్సిపల్ వార్డులలో పారిశుధ్య సమస్య తీవ్రంగా మారినప్పటికీ సిబ్బంది అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోవడం లేదనే ఆరోపణలున్నాయి. ఇక కార్మిక వాడలలో అస్సలు పట్టించుకోకపోతుండడంతో ఇళ్ల మధ్యనే చెత్తాచెదారం కుప్పలుగా పేరుకుపోయి దర్శనమిస్తున్నాయి. పట్టణంలోని రామా టాకీస్ ప్రాంతంలో చెత్త పేరుకుపోయి తీవ్ర దుర్గంధం వ్యాప్తి చెందుతుండడంతో స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో కిరాణం వ్యాపారాలు కొనసాగుతుండడంతో నిత్యం చెత్త నిల్వలు పేరుకు పోతున్నాయని, మునిసిపల్ సిబ్బంది రోజుల తరబడి తొలగించకుండా నిర్లక్ష్యం వహిస్తుండడంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంటుందని బస్తీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెల్లంపల్లి వన్



టౌన్ పోలీస్ స్టేషన్ క్వార్టర్ల మధ్య చెత్తాచెదారం పేరుకుపోయి పందులు స్వైర విహారం చేస్తున్నప్పటికీ పట్టించుకునే వారే లేకుండా పోతున్నారు. ప్రతి వార్డుకు చెత్తను తొలగించేందుకు వాహనంతో పాటు సిబ్బందిని కేటాయిస్తున్నా పరిస్థితిలో మాత్రం ఎటువంటి మార్పు రావడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బెల్లంపల్లి బల్దియాలో పలు వార్డుల్లో చెత్త తొలగింపు పై అధికారులు నిర్లక్ష్యం వీడాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తుంది.





# పత్తి పంట కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

### వివిధ శాఖల అధికారులతో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

పత్తి పంట కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులు ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పత్తి, సోయాబీన్, మొక్కజొన్న పంటల కొనుగోలు ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పత్తి కొనుగోలు ప్రక్రియను నిర్ణీత సమయానికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. కొనుగోళ్లకు సంబంధించి ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ కోసం 'కపాస్ కిసాన్ యాప్' వినియోగించాలని తెలిపారు. రైతులకు ఈ యాప్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. రైతు వేదికల ద్వారా, గ్రామాల్లో ఎవోలు, ఎఈవోలు రైతులకు ఈ యాప్ వినియోగ విధానాన్ని వివరించాలన్నారు. రైతులు పత్తి కొనుగోలు సంబంధిత సేవల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800-599-5779 లేదా వాట్సప్ నంబర్ 8897281111 ను సంప్రదించి సమాచారం పొందవచ్చని వివరించారు. రైతుల పంటకు ఖచ్చితంగా మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తేమ శాతం విషయంలో రైతులు నష్టపోకుండా వారికి పూర్తి వివరాలు ముందుగానే తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిన్నింగ్ మిల్లులలో అవసరమైన అన్ని వసతులు ఉండేలా చూడాలని, ముఖ్యంగా అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వే బ్రిడ్జీలకు నిర్ణీత గడువులోపే స్టాంపింగ్ చేయించుకోవాలని సూచించారు. రైతులు పంటలు అమ్మిన వెంటనే వారికి నిర్ణీత గడువులోపు డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, మొక్కజొన్న, సోయాబీన్ కొనుగోళ్లలో కూడా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. త్వరలోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పంటను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులు తమ పంటను ప్రైవేటు వ్యక్తులకు విక్రయించవద్దని సూచించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు సంబంధించిన 'కపాస్ కిసాన్' యాప్ గోడప్రతులను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మార్కెటింగ్ అధికారి గజానంద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, మార్క్‌ఫెడ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు భీమ్ రెడ్డి, అబ్దుల్ హాదీ, రైతులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ సీఎంను కలిసిన ఆదిలాబాద్ ఎంపీ నగేష్

### అనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న నేతలు

**ఆదిలాబాద్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీలో మంగళవారం చంద్రబాబు నాయుడుని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. టీడీపీ ద్వారా 31 సంవత్సరాల క్రితం రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తనకు చంద్రబాబు నాయుడు ఉమ్మడి రాష్ట్ర రాజకీయాలలో ఎన్నో అవకాశం ఇచ్చరాని గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌గా, పార్టీలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జిల్లా పార్టీ అధ్యక్షునిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నో పదవులు ఇచ్చారని, గుర్తు చేసుకున్నారు.

## 83 రోజుల్లో రూ.81 లక్షలు

### బాసర సరస్వతీ అమ్మవారి హుండీ లెక్కింపు

**ముథోల్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చదువుల తల్లి కొలువైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారికి భక్తులు సమర్పించిన హుండీ కానుకలను ఈ రోజు ఆలయ సాధారణ అక్షరాబ్యాస మండపంలో లెక్కింపు నిర్వహించారు. ఈ లెక్కింపులో నగదు ఎనభై ఒక్క లక్షల అరవై తొమ్మిది వేల తొంభై తొమ్మిది రూపాయలు. (81,69,099) మిశ్రమ బంగారం 91గ్రాముల 500 మిల్లీ గ్రాములు, మిశ్రమ వెండి 3కిలోల 500 గ్రాములు, విదేశీ కరెన్సీ 79 నోట్లు వచ్చాయని, ఈ ఆదాయం ఆలయానికి 83 రోజుల్లో సమకూరినట్లు ఆలయ ఈఓ అంజనీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శరత్ పాటక్, ఏఈఓ సుదర్శన్ గౌడ్, సూపరింటెండెంట్ శివరాజ్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, బాసర పోలీసు, దేవస్థాన హోం గార్డులు, వాగ్దేవి సోసైటీ సభ్యులు, శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక

### 16 నుంచి జిల్లాలో ఎంపిక ప్రక్రియ

### ఏఐసీసీ ప్రతినిధి డాక్టర్ నరేష్ కుమార్



**మంచిర్యాల, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాలతో, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు జరుగుతున్న సంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షుడి ఎంపిక పారదర్శకంగా నిర్వహిస్తున్నామని ఏఐసీసీ ప్రతినిధి డాక్టర్ నరేష్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డీసీసీ అభ్యర్థి ఎంపిక కార్యాచరణను వివరించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ఇందుకోసం జిల్లాపై పట్టున్న, నాయకుల, కార్యకర్తలతో పాటు ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న, అందరిని కలుపు కుపోయే వ్యక్తిత్వమున్న, పార్టీ అభివృద్ధి కోసం పాటుపడే నాయకుడిని ఎంపిక చేస్తామన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, వంశీ చందర్‌ల ఆదేశాలతో డీసీసీ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా పీసీసీ కో ఆర్డినేటర్లు శివలింగ్ శ్రీనివాస్ గౌడ్, అనిల్ కుమార్, జ్యోతిలతో కలిసి నిర్వహిస్తామన్నారు. మంచిర్యాల జిల్లాలో ఈ నెల 16వ తేదీ నుంచి డీసీసీ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియ ప్రారంభిస్తున్నామని ఏఐసీసీ ప్రతినిధి డాక్టర్ నరేష్ కుమార్ తెలిపారు. నాలుగు గంటలకు పాత్రికేయుల సమావేశం, ఐదు గంటలకు జిల్లా స్థాయి నాయకులతోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించి డీసీసీ అధ్యక్ష పదవి కోసం దరఖాస్తు ఫారాలు అందజేస్తామన్నారు. పార్టీ లైన్ ప్రకారం బలమైన, పార్టీ కోసం పని చేసే నాయకుడిని ఎన్నుకుంటామన్నా రు. 17న ఉదయం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసిన అభ్యర్థులతో ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో వన్ టూ వన్ ఇంటర్వ్యూలు నిర్వహించి, మధ్యాహ్నం రెండు గంటలకు బెల్లంపల్లి నియోజక వర్గ స్థాయి సమావేశంలె బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ఫ్రంటల్ ఆర్గనైజేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేయనున్నామన్నారు. 18న చెన్నూర్ అసెంబ్లీ నియోజక వర్గ సమావేశం ఉదయం 11 గంటలకు చెన్నూర్ లో ఉంటుందని, 19న ఉద యం పది గంటలకు డీసీసీ అధ్యక్షుడిగా దరఖాస్తు చేసుకున్న వారితో ముఖాముఖి నిర్వహిస్తామన్నారు. అంతే కాకుండా అధ్యక్షుడి ఎంపిక కోసం మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ నియోజక వర్గాల్లో క్షేత్ర స్థాయిలో ప్రజలు, కార్యకర్తల వద్దకు వెళ్లి వారి ఒపినియన్ తీసుకుంటామన్నారు. దరఖాస్తు చేసు కున్న వారిలో నుంచి ఆరుగురిని ఎంపిక చేసి అధిష్టానంకు దరఖాస్తు ఫారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో తనతోపాటు పీసీసీ కో ఆర్డినేటర్లు శివలింగ్ శ్రీనివాస్ గౌడ్, అనిల్ కుమార్, జ్యోతిలు ఉంటారన్నారు. సంఘఠన్ సృజన్ అభియాన్ లో భాగంగా మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షుడి ఎంపికలో భాగంగా మంగళ వారం హైదరాబాద్ లో ఎంఎల్‌ఏలు గడ్డం వివేక్ వెంకట స్వామి (చెన్నూర్), గడ్డం వినోద్ (బెల్లంపల్లి)లతో పాటు మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేం సాగర్ రావుతో పాటు డీసీసీ మాజీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖను కలిసి కార్యక్రమ షెడ్యూల్ ఖరారు చేసినట్లు ఏఐసీసీ అబ్జర్వర్ డాక్టర్ నరేష్ కుమార్ వెల్లడించారు.

# ప్రతి ఒక్కరు బౌద్ధ దమ్మాన్ని స్వీకరించాలి

### భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రజ్ఞ కుమార్

**ఆదిలాబాద్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

ప్రపంచంలోనే సర్వ శ్రేష్ఠ మతము బౌద్ధ బౌద్ధ దమ్మమ్ అని భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నజడే ప్రజ్ఞ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌక్ లో 69వ ధమ్మచక్ర ప్రవర్తన దివస్‌ను భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసారు. అనంతరం పంచాశిల్ ద్వాజరోహన చేశారు. అనంతరం ప్రజ్ఞ కుమార్ మాట్లాడుతూ 14 వ అక్టోబర్ 1956లో మహారాష్ట్రలోని నాగపూర్ నగరము లోని దిక్షా భూమిలో డా. భీంరావ్ రాంజీ అంబేద్కర్ అయిదు లక్షల జనాలతో బౌద్ధ దమ్మాన్ని స్వికరించారు అని అన్నారు. అప్పుడి నుండి ప్రతి సంవత్సరం ధమ్మచక్ర ప్రవర్తన దినమును జరుపుకుంటామన్నారు. అంబేద్కర్ కళలను సాకారం చెయ్యు టానికి ప్రతి ఒక్కరు బౌద్ధ ధసమ్మాన్ని స్వీక రించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దయానంద్, కంత్రావు వాఘమరే, దయా నంద్, భలేరావు, హట్కర్ రాజు పాల్గొన్నారు.



## నిర్మల్‌లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు

**నిర్మల్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోని వివిధ వ్యాపార దుకాణాల్లో స్వీట్ హోంలు, ఫాస్ట్‌ఫుడ్ షాపులను జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ప్రత్యూష మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీపావళి పండుగ నేపథ్యంలో ఆహారం కల్తీ కాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వ్యాపారులు నిబంధనలు కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. ఆహార పదార్థాలు తయారు చేసేవారు నాణ్యమైన పదార్థాలను తయారు చేయాలనికల్తీకి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.





## అట్రాసిటీ కేసుల్లో విచారణ

# వేగవతం చేయాలి

- ఎస్సీ, ఎస్టీలపై దాడులను నివారించాలి..
- బాధితులకు సత్వర న్యాయం చేయాలి
- జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

ఎస్సీ, ఎస్టీల అట్రాసిటీ ట్రే సిటీ పెండింగ్ కేసులపై యలసత్వం కేసులకు సంబంధించిన వాటిపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు సంబంధిత అధికారులకు సూచించారు. కేసుల పురోగతిపై ప్రతీ మూడు నెలలకు ఒకసారి పర్యవేక్షించే విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. శాసన సభ్యు లు పాయల్ శంకర్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులతో కలిసి సమీక్షించారు. సమావేశంలో షెడ్యూల్ కులాల అభివృద్ధికి సంబంధించిన నిధుల వినియోగం, అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, వాటి ప్రయోజనాలు, అనుసరించాల్సిన పారదర్శకత పై చర్చించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా పర్యవేక్షణ జరగాలని కమిటి సభ్యులకు సూచించారు. కమిటీ సభ్యులు వారి సూచనలు, అభిప్రాయాలను వ్యక్తపరిచారు., ఎస్సీ ఎస్టీ లపై అన్యాయాల నివారణకు తీసుకొచ్చిన చట్టాలు ఎన్ని ఉన్న దాడులు జరుగుతూనే ఉన్నాయని కమిటి సభ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరిగిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, పరిహారంగా బాధితులకు రూ.25 వేలు చెల్లించడం జరుగు తుందన్నారు. కేసుల అమలులో పారదర్శకత, పర్యవేక్షణ, సమర్థత కోసం జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయ డం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగే దాడుల పై చర్యలను నివారించేందుకు, బాధితులకు న్యాయం జరిగేందుకు కమిటీ కీలకంగా పనిచేస్తుందనీ తెలిపారు. చట్టాల అమలును పర్యవేక్షిస్తూ బాధితులకు సకాలంలో పరిహారం, న్యాయం అందేలా చూస్తుందని, సభ్యులు తమ బాధ్యతల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు శ్యామ లాదేవి, రాజేశ్వర్, అదనపు ఎస్పీ కాజల్ సింగ్, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని, ట్రైనీ డిప్యూటి కలెక్టర్ వంశీ కృష్ణ రెడ్డి, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ సునీత, డీఎస్పీ జీవన్ రెడ్డి, సంబంధిత అధికారులు, కమిటి సభ్యులు పాల్గొన్నారు.





## తెలంగాణ రైజింగ్ సర్వేలో పాల్గొనాలి

**ఆదిలాబాద్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

తెలంగాణా రాష్ట్రాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ -2047 డాక్యుమెంటును రూపొందిస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టారు. అక్టోబర్ 10 వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్.ఆర్.ఐ లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కాగా, ఈ తెలంగాణ రైజింగ్ విజన్ -2047 సర్వే లో రాష్ట్రంలోని ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తూ నేడు సర్క్యులర్ జారీ చేసిందన్నారు. ఈనెల 25 వ తేదీ వరకు జరిగే విజన్-2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడం తోపాటు ఈ సర్వే లింక్‌ను, కోడ్‌ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు.

## 'విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలి'



**ఆదిలాబాద్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాలో కలెక్టర్లతో మాట్లాడారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖల అధికారులతో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల విద్యార్థుల సంక్షేమం పై నిర్వహించిన సమీక్ష సమావేశం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు. ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలని, సమస్యల పరిష్కారంపై ఆయా పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యాబోధన కొనసాగించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏడు స్కూల్‌లలో 425 మంది విద్యార్థులు చదువుతున్నారని, దసరా సెలవుల తరవాత వారిని స్కూల్స్‌లోకి రానివ్వడం లేదన్నారు. జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమం పై సంబంధిత శాఖల అధికారులు ఆయా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రేపు సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించి దిశా నిర్దేశం చేయడం జరుగుతుందన్నారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సునీత, గిరిజన అభివృద్ధి శాఖ, పాల్గొన్నారు.



## పద్మల్‌పురి కాకో ఆలయంలో

# దండారి సందడి

**దండేపల్లి, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

మండలంలోని పద్మల్‌పురి కాకో ఆలయానికి ఆదివాసీలు తరలివచ్చి అమ్మవారికి ఆదివాసీలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నలుమూల నుంచి మంగళవారం వందలాది మంది గిరిజనులు కుటుంబ సమేతంగా కాకో అమ్మవారిని దర్శించుకున్నారు. దీపావళి పండుగ ముగిసే వరకు గిరిజన సాంప్రదాయబద్ధంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారు. గిరిజనులు గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి జలాభిషేకం చేసేందుకు గిరిజనులు డప్పువాయిద్యాలతో గుస్సాడీ వేషాధారణలు, నృత్యాలతో ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి కాకో అమ్మవారికి జలాభిషేకం చేశారు.

**గిరిజన సంప్రదాయాలను కాపాడేది ఆదివాసీలే...**

గిరిజన సంస్కృతీసంప్రదాయాలను కాపాడేది ఆదివాసీలేనని తెలంగాణ రాష్ట్ర గిరిజన కో-ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. దండేపల్లి మండలం గుడిరేవులో పద్మల్‌పూరీ కాకో ఆలయంలో దండారీ గుస్సాడి వేడకుల సందర్భంగా మంగళవారం కాకో ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దరించుకున్నారు.

**గుస్సాడి దర్బార్‌కు కలెక్టర్, డీసీపీలకు ఆహ్వానం...**

దండేపల్లి మండలం గుడిరేవులో పద్మల్ పూరీ కాకో ఆలయంలో ఈ నెల 17 శుక్రవారం నిర్వహించే గుస్సాడి దండారీ దర్బార్ ఉత్సవానికి రావాలని కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ భాస్కర్‌కు ఆలయ కమిటీ నిర్వాహకులు మంగళవారం మంచిర్యాలలో కలిసి ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కొమురం హన్మంత్‌పటేల్, నిర్వాహ కులు కనక జంగు, ఆత్రం జలపతి, సోయం జంగు, మధు ఉన్నారు.



# విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

## ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని విద్యార్థులకు, యువతకు, ఔత్సాహిక ఫొటో, వీడియోగ్రాఫర్లకు ఈ నెల 21 పోలీసు ఫ్లాగ్ డే (అమర వీరుల దినోత్సవం)ను పురస్కరించుకుని పోటీలు నిర్వహించనున్నామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఔత్సాహికులు ఎవరైనా పాల్గొనే విధంగా జిల్లా పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫొటోలు లేదా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూడనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాలలో పోలీసుల సేవ, ఇతర పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలపై మూడు నిమిషాలకు తగ్గకుండా షార్ట్ వీడియోలను రూపొందించాలని చెప్పారు. అదే విధంగా పోలీసులు చేసినటువంటి సేవల ఫొటోలను (10/8 సైబ్) అందించాలని సూచించారు. ఉత్తమంగా ఉన్న మొదటి మూడు ఫొటోలను, వీడియోలను జిల్లాలో బహుమతి ప్రదానం చేస్తూ రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామని చెప్పారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే విధంగా అర్హత లభిస్తుందని తెలియజేశారు. ఈ ఫొటోలను, వీడియోలను అక్టోబరు 23వ తారీకు లోగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఐటీ కోర్ విభాగంలో (ఐటీ కోర్ కో ఆర్డినేటర్ 9712670527) ఫొటోలు, పెన్ డ్రైవ్‌లో వేసి షార్ట్ ఫిలింను అందజేయాలన్నారు. కాగా పోలీసు ఫ్లాగ్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లాలోని విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దు భాషలో 6వ తరగతి నుంచి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చని అన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబరు 28లోగా సమర్పించాలని సూచించారు.



# పోషక లోప నివారణ.. ఆరోగ్య రక్షణ

**ఆసిఫాబాద్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
మాతా శిశు సంరక్షణతో పాటు ఆరోగ్య వంతమైన నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం ఏటా పోషణ్ అభియాన్ మాసోత్సవాన్ని నిర్వహిస్తోంది. జిల్లాలో ఉన్న 1,005 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నారు. అక్టోబరు 31 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిం చేందుకు ఐసీడీఎస్ అధికారులు కార్యాచరణ రూ పొందించారు. అధికార గణాంకాల ప్రకారం జిల్లాలో బాలింతలు 2,373, గర్భిణులు 5.534, 0 నుంచి 3 నెలల శిశువులు 2.272, ఏడు నెలల నుంచి మూ డేళ్ల పిల్లలు 19,799 ఉన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, కిషోర బాలికల్లో పౌష్టికాహారలోపాన్ని నివారించేందుకు పోషణ మాసం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 1 నుంచి అక్టోబరు 10 వరకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై నిర్వహణ కోసం ఇప్పటికే ప్రత్యేక ప్రణాళికలను జిల్లాలోని ప్రాజెక్టును పంపించారు. ఇందు కోసం అంగన్‌వాడీ సిబ్బంది అంతా సిద్ధం చేశారు. మొదటి దఫాలో అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, పాలిచ్చే తల్లులతో పిల పోషణపై సమావేశం నిర్వహిస్తున్నారు. పౌష్టికాహారం వంటలపై పోటీలు పరీక్షలు, పిల్లల ఎత్తు, బరువు చూడడం, ఆహారంలో చక్కెర, నూనె తగ్గించడం తల్లిదండ్రులతో పోషకాహార ప్రతిజతలు, కథలు చెప్పడంతో పాటు స్థానిక ఉత్పత్తులపై అవగాహన స్థానిక వంటలను ప్రోత్సహించేలా చేస్తున్నారు. రెండో దఫాలో బిడ్డకు అందించే ముర్రుపాలు విశిష్టత, పిల్లలకు పోషణ తదితర అంశాలపై సమావేశాలు నిర్వహిస్తున్నారు. తల్లులతో పోషణ లోపం ఉన్న పిల్లల తల్లులతో అనుభవాలు పంచుకోవడం, చిరు ధాన్యాలు, పండ్లు కూరగాయాలపై సమావేశాలతో అవగాహన కల్పిస్తున్నారు. మూడో దఫాలో అతి తీవ్ర పోషణ లోపం ఉన్న పిల్లలకు ఆకలి పరీక్ష నిర్వహిస్తారు. రక్తహీనత, అధిక బరువుపై కిషోర బాలికలకు అవగాహన హెచ్‌బీ పరీక్షలు నిర్వహణ, అంగన్‌వాడీ కేంద్రాలు, యోగాసాధన పోషణ మిష న్ కార్యక్రమాలు చేపడుతున్నారు. నాలుగో దఫాలో మంచినీరు వ్యక్తిగత



పరిశుభ్రత అవగాహన ఆరు నెలల లోపు వయస్సు పిల్లలు, గర్భిణుల ఇళ్ల సందర్శన అవగాహన, తక్కువ చక్కెర ఉన్న పదార్థాల ప్రదర్శన ఒక సారి వాడిన నూనెపడేసేలా అవగాహన కల్పించనున్నారు. ప్లాస్టిక్ వినియోగంతో వచ్చే అనర్థాలను స్పష్టమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు.



## చిట్టీల పేరుతో మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

**బజార్‌హత్నూర్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
మండలంలో చిట్టిల పేరుతో మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక సీఐ వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఎడ్ల రాజు అనే యువకుడు చిట్టిల పేరుతో దాదాపు 15 లక్షల రూపాయలు కట్టించుకొని తిరిగి చెల్లించకుండా మోసం చేశాడని బాధితులు ఫిర్యాదు చేయడంతో నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై లైంగికదాడికి పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్

**బజార్‌హత్నూర్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
9 సంవత్సరాల మైనర్ బాలికపై ఓ వ్యక్తి లైంగికదాడికి పాల్పడ్డ సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక సీఐ వెంకటేశ్వరరావు, స్థానిక ఎస్సై సంజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నెరెడిగొండ మండలం తేజాపూర్ గ్రామాని చెందిన చందనగిరి కిష్టయ్య అనే వ్యక్తి మైనర్ బాలికపై లైంగికదాడికి పాలదిద్దాడు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితున్ని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.



# పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

**తిర్యాణి, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
కుటుంబ కలహాలతో సైదం కల్పన (28) అనే వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన తిర్యాణి మండలం గంభీరావుపేటలో చోటుచేసుకుంది. గంభీరావుపేట గ్రామానికి చెందిన సైదం శేఖర్‌తో తన మేనమామ బెల్లంపల్లి మండలం కన్నల గ్రామానికి చెందిన జాగిర్తి బాపు కుమార్తె కల్పనతో పన్నేండేళ్ల కిందట వివాహం జరిగింది. గత కొంత కాలంగా భార్యాభర్తల మధ్య వివాదాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం రాత్రి కల్పన పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు గమనించి తిర్యాణి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కల్పన మృతి చెందినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. కల్పన తల్లి జాగిర్తి దేవక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు



కొనసాగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అల్లుడే తమ కుమార్తెను హతమార్చాడాన్ని కల్పనా తల్లిదండ్రులు ఆరోపించారు. కల్పన శేఖర్ దంపతులకు కుమారుడు హర్షవర్ధన్(8), కుమార్తె సామాన్విత (6)లు ఉన్నారు.

## మెప్మా సిబ్బందిపై వేటు

**నిర్మల్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా మెప్మాలో ఉద్యోగాలు నిర్వహిస్తున్న ఇద్దరిపై వేటుపడినట్లు అధికారులు తెలిపారు. మెప్మా పీడీగా విధులు నిర్వహిస్తున్న సుభాష్ పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విచారణ జరిపిన అధికారులు ఆయనను హైదరాబాద్ ప్రధాన కార్యానికి సరెండర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తారు. నిర్మల్ పట్టణంలో మెప్మాలో ఆర్పీగా విధులు నిర్వహి స్తున్న సైరాబాను అక్రమాలకు పాల్పడినట్లు తేలడంతో ఆమెను ఉద్యోగం నుంచి తొలగి స్తూ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఉత్తర్వులు జారీ చేశారు నిర్మల్ జిల్లా కేంద్రంలో మెప్మాలో అవినీతి ఆక్రమణలు జరుగుతున్నాయని కొన్ని రోజులుగా ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకో వడంతో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## మధుకర్‌కు బీజేపీ నేతల నివాళి

**మందమర్రి, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
ఇటీవల ఆత్మహత్య చేసుకున్న వేమనపల్లి బీజేపీ మండల అధ్యక్షులు యేట మధుకర్ కుటుంబ సభ్యులను పట్టణ బీజేపీ నాయకులు పరామర్శించారు. మంగళవారం నీల్వాయిలో మధుకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కుటుంబ సభ్యులు ధైర్యం కోల్పోవద్దని పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కాగా పరామర్శించిన వారిలో బీజేపీ రాష్ట్ర నాయకులు దుర్గారాజ్, శివ, చంద్రమౌళిలు పాల్గొన్నారు.

## చేతికి వచ్చిన పంట ధ్వంసం చేసిన అడవి పందులు

**ఖానాపూర్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
సాగు భూమి లేక బతుకు దెరువు కోసం విదేశాల్లోకి వెళ్లి అప్పుల పాలయ్యాడు ఓ రైతు. అయితే కౌలుకు రెండు ఎక్కరాల భూమిని వరిసాగు కోసం తీసుకున్నాడు. అందులో వరి పంట సాగు చేసుకోగా శఅడవి పందులు చేతుకి వచ్చిన పంటను ధ్వంసం చేశాయి. ఉదయం ఆ పంటను చూసి ఆ రైతు కన్నీరు పెట్టుకున్నాడు. ఈ ఘటన ఖానాపూర్ మండల పరిధిలో చోటచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే.. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని సూర్జపూర్ గ్రామానికి చెందిన తోకల గంగన్న అనే కౌలు రైతు పొట్ట కూటి కోసం విదేశాల్లోకి వెళ్లాడు. అదృష్టం వరించాక అప్పుల పాలై తిరిగి సొంతూరుకి వచ్చాడు. ఇతరుల భూములను కౌలుకు చేసుకోని జీవనం సాగిస్తున్నాడు. ఈ ఏడాది మేడంపల్లి శివారులో రెండు ఎకరాల సాగు భూమిని కౌలుకు తీసుకోని వరి పంట సాగు చేసుకోగా ఆడవి పందులు బీభత్సం సృష్టించాయి. అడవి పందులు ధ్వంసం చేసిన వరి పంట నష్టపరిహారాన్ని అటవీ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు నష్టపరిహారం చెల్లించాలని కౌలు రైతు గంగన్న ప్రభుత్వాన్ని వేడుకున్నారు.




## యూట్యూబర్ వెంకటేష్‌కు 14 రోజులు రిమాండ్

**తిర్యాణి, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
తిర్యాని మండలం మంగి పాత గూడకు చెందిన యూట్యూబ్ వెంకటేష్‌కు ఆసిఫాబాద్ కోర్టు 14 రోజుల రిమాండ్‌ను విధించింది. తిర్యాణి ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం గడిచిన మూడు రోజుల క్రితం యూట్యూబర్ వెంకటేష్ ఓ సామాజిక వర్గాన్ని దూషిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఆ పోస్టు వైరల్ గా మారడంతో ఆ సామాజిక వర్గానికి చెందిన ముఖ్య నాయకులు అతనిపై రెండు రోజుల క్రితం తిర్యాని పోలీస్ స్టేషన్‌లో పిటీషన్ ఇవ్వగా తనని అరెస్ట్ చేసి విచారణ చేపట్టి నేడు ఆసిఫాబాద్ కోర్టులో హాజరు పరచడం జరిగిందని తెలిపారు. కేసులో అతనికి 14 రోజుల రిమాండ్ కోర్టు విధించగా జైలుకు తరలించినట్లు ఎస్సై వెంకటేష్ పేర్కొన్నారు. సమాజంలో సోషల్ మీడియాను అవసర నిమిత్తమే వాడుకోవాలని అతిగా ఉత్సాహం చూపెడితే ఇలాగనే జరుగుతుందని ఎస్ఐ తెలిపారు అదే విధంగా యువత సమాజానికి ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేస్తే తాము స్వాగతిస్తామని అసంఘిక కార్యకలాపాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పు అని హెచ్చరించారు.

## ఆటో డ్రైవర్‌కు ఏడాది జైలు శిక్ష

**ఆదిలాబాద్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
మద్యం మత్తులో ఆటో నడిపి ఓ వ్యక్తి మరణానికి కారణమైన ఆటో డ్రైవర్ జక్కులవార్ రీకేష్‌కు ఏడాది జైలు శిక్ష, రూ. 7,500 జరిమానా విధిస్తు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు తీర్పు ఇచ్చినట్లు కోర్టు లైసెన్ అధికారి గంగా సింగ్ తెలిపారు. తర్నం బ్రిడ్జి వద్ద మద్యం మత్తులో డ్రైవర్ రీకేష్ ఆటో నడిపి ఆటో బోల్తా కొట్టించిన ఘటనలో భరత్ కుమార్ మృతి చెందాడు.

## పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలి

**ఆదిలాబాద్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
బాధితులు మోసపోతే జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని నిర్భయంగా సంప్రదించవచ్చునని వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. పట్టణానికి చెందిన బాధితుడు జలారపు చంద్రశేఖర్ వద్ద కారు అద్దెకు తీసుకుని తిరిగి ఇవ్వని ముమ్మడి వార్ రాకేష్ అతని సోదరుడు కృష్ణపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. చంద్రశేఖర్ ఈనెల 23న ఫిర్యాదు చేసినట్లు సీఐ తెలిపారు.



# పూజలు చేస్తానని నమ్మించి.. పాడు చేశాడు..!

**ఆదిలాబాద్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)**
మంత్రాల నేపంతో మైనర్ బాలిక పై లైంగిక దాడికి పాల్పడిన నకిలీ బాబాను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. తాజాగా ఆయన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన మైనర్ బాలిక తరచూ అనారోగ్యానికి గురవ్వడంతో.. తన స్నేహితురాలు తండ్రి అయిన గాదిగూడకు చెందిన నిందితుడు షేక్ కలీం మంత్రాలు, తంత్రాలు తాయిత్తులతో నయం చేస్తానని నమ్మబలికాడు. బాధితురాలితో సహా వారి కుటుంబీకులను ఈనెల 9న నిర్మల్ జిల్లా సోన్ నది సమీపంలో పలు పూజా కార్యక్రమాలు చేయించారు. తిరిగి 11న బాధితురాలి స్వగృహానికి తీసుకువచ్చారు. అదే రోజు రాత్రి నిందితుడు బాధితురాలి ఇంట్లో బస చేసి.. పూర్తిగా నయం కావాలంటే ఈరోజు రాత్రి ఒంటరిగా బాధితురాలితో పలు పూజా కార్యక్రమాలు చేయాలని నమ్మబలికి కుటుంబీకులను వేరే గదిలో ఉంచి రాత్రి సమయంలో బాధితురాలి పై లైంగికంగా వేధింపులకు పాల్పడ్డాడు. ఈ విషయం కుటుంబీకులకు చెబితే వారిని చంపేస్తానని బెదిరించాడు. మరుసటి రోజు ఉదయం బాధితురాలు తల్లిదండ్రులకు చెప్పడంతో కుటుంబీకులు వెంటనే ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. నిందితుడి పై ఫోక్సో కేసు నమోదవడంతో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు సీఐ సునీల్ కుమార్ వెల్లడించారు. మంత్రాలను, తంత్రాలు అనే బాబాలను అస్సలు నమ్మవద్దని సూచించారు. ఎలాంటి వైద్య సమస్యలు ఉన్న నిర్భయంగా గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులను సంప్రదించాలని సూచించారు.








# అందరి అభిప్రాయాల మేరకే డిసిసి అధ్యక్షుల నియామకం

**ఏఐసీసీ పరిశీలకులు అజయ్ సింగ్**
**ఆదిలాబాద్‌లో సంఘటన్ శ్రుజన్ అభయాన్ సభ**

**ఆదిలాబాద్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)** కాంగ్రెస్ పార్టీ పని తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకే సంఘటన్ శ్రుజన్ అభయాన్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు ఏఐసీసీ పరిశీలకులు అజయ్ సింగ్ అన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారీ దాకా భారత్ జోడో యాత్ర చేపట్టి రాహుల్ గాంధీ చారిత్రాత్మక ఘట్టాన్నిఆవిష్కరించారన్నారు. రానున్న బీహార్ హర్యానా లోనూ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేసారు. మోదీ గత ఎన్నికలలో అబ్‌కీబార్ చార్ సౌపార్ అన్నారని కాని కష్టం మీద 240 సీట్లకెపరిమితం అయ్యారన్నారు. నల్లధనాన్ని బయటికి తీస్తానని ప్రగల్భాలు పలికి కార్పోరేట్లకు కోట్ల రుణాలు మాఫీ చేసారన్నారు. అన్నం పెట్టే అన్నదాతకు మాత్రం రుణ మాఫీ చేయలేదని విమర్శించారు. 2004 లో కాంగ్రెస్ ఇక్కడ గెలిచిందని ఆ తర్వాత ఓటమికి నేతల మధ్య సఖ్యత లేకపోడమే అన్నారు. కాంగ్రెస్ శ్రేణులంతా కలిసి కట్టుగా ఉంటే ఆదిలాబాద్‌లో గత ఎన్నికలలో పార్టీ ఓడిపోయేదే కాదన్నారు. డీసీసీ అభ్యర్థి నియామకం విష యంలో అందరి అభిప్రాయం తీసుకుంటామని తెలి పా రు. ఎవర్ని నియమిస్తే బాగుంటుందో చెప్పాలని కోరా రు. అనంతరం మండలం, బ్లాక్, తాలూకా లెవల్లో అధ్యక్షుల నియామకం చేపడతామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, సంఘటన్ శ్రుజన్ అభియాన్ సమన్వయకర్త చంద్రశేఖర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, కార్యక్రమ కోఆర్డినేటర్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్, ఆదిలాబాద్ కాంగ్రెస్ అసెం బ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డి, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ, ఏఐసీసీ మెంబర్ నరేష్ జాదవ్, బోథ్ అసెంబ్లీ నియోజక వర్గ ఇంచార్జి ఆడె గజేందర్ పాల్గొన్నారు.

# గౌతమ బుద్ధుడు బోధించిన మార్గాన్ని అనుసరిద్దాం






**ఉట్నూర్, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)** సమస్త మానవాళికి శాంతి సందేశాన్ని ఇచ్చిన భగవాన్ బుద్ధుడి బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని బౌద్ధ భిక్షువులు బుద్ధగోశ్, అరియా అన్నారు.మంగళవారం ఉట్నూర్ మండలంలోని నర్సాపూర్-(బి) గ్రామంలోని సాకేత్ బుద్ధ విహార్‌లో 69వ ధమ్మ చక్ర పరివర్తన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం పంచశీల జెండాను ఆవిష్కరించి, బుద్ధ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా బౌద్ధ భిక్షువు బుద్ధగోశ్ మాట్లాడుతూ...సకల జగతికి గౌతమ బుద్ధుడు శాంతి, కరుణ, మైత్రి,సోదర భావాన్ని కలిగిన గొప్ప ధమ్మాన్ని అందించారన్నారు.మనిషి తన జీవితంలో రాగద్వేషాలను విడిచి మానవ మనుగడకు అనువైన బౌద్ధ ధమ్మాన్నీ ఆచరించాలన్నారు.సమానత్వం, స్వేచ్ఛను బోధించే బుద్ధుడు బాటలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు.అనంతరం బుద్ధుడు మరియు అతని ధమ్మం అనే అంశంపై నిర్వహించిన పరీక్ష పోటీలలో గెలుపొందిన పలువురికి పంచధాతువులతో తయారు చేసిన గౌతమ బుద్ధుడి విగ్రహాలను ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జాతీయ కో-ఆర్డినేటర్ సునీల్ సారీపుత్త, దక్షిణ భారత దేశ అధ్యక్షుడు వాగ్మారే దీపక్,మాజీ సర్పంచ్ కళావతి, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ ఇంద్రవెల్లి మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే జితేందర్, నర్సపూర్ గ్రామ అధ్యక్షుడు మిలింద్ వాగ్మారే, కాంబ్లే భగవాన్, జోందలే విజయ్, వినోద్ ససానే, కుల్ దీప్,కాంబ్లే విక్రం,మహిళలు రంభా, చిత్రశీల, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.



## మధుకర్ ఆత్మహత్య కేసులో
# దోషులను శిక్షించాలి
## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



**వేమనపల్లి, అక్టోబర్ 14 (ప్రభాత సమాచారం)** వేమనపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు ఏటా మధుకర్ ఆత్మహత్య కేసులో దోషులను శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు పేర్కొన్నారు. మంగళవారం మధుకర్ స్వగ్రామం నీల్వాయిలో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. మధుకర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మధుకర్ కుటుంబాన్ని అన్ని విధాలుగా బీజేపీ ఆదుకుంటుందని, మధుకర్ ఆత్మహత్య కేసులో దోషులను శిక్షించే వరకు బీజేపీ పోరాటం చేస్తుందని తెలిపారు. ఎఫ్ఐఆర్ కాపీలో కాంగ్రెస్ నాయకుల పేర్లు ఉన్నప్పటికీ పోలీసులు ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేదు అని ప్రశ్నించారు. ఇవాళ రామగుండం పోలీస్ కమిషనర్‌ను కలిసి కేసు పురోగతిపై చర్చించనున్నట్టు తెలిపారు. బీజేపీ కార్యకర్తలు ఎవ్వరూ మనోధైర్యం కోల్పోవద్దని, మీకు అన్ని విధాలుగా పార్టీ ఆదుకుంటుందని తెలిపారు. ఇక జడ్పీటీసీ ఎన్నికల్లో మధుకర్ పోటీ చేసి ఎక్కడ గెలుస్తాడో అని కాంగ్రెస్ నాయకులు అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించి ఆత్మహత్య చేసుకునేలా రాజకీయ వేధింపులకు పాల్పడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు వెంకటేశ్వర గౌడ్, మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల హేమాజీ, బీజేపీ నాయకులు దుర్గం అశోక్, గోమాస శ్రీనివాస్,వేమనపల్లి మండల బిజెపి నాయకులు కంపల్లి అజయ్ కుమార్, కొప్పుల చరణ్ రాజ్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



విలేకరులు
కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY